navyandhrasaradhi@gmail.com
www.navyandhrasaradhi.com

DECEMBER-2022

Rs.25/-

# నవ్యాంధ్ర సారధి

మాసపత్రిక

NAVYANDHRA SARADHI (A Leading Monthly Magazine)





# డిసెంబరు 2022


ఎడిటర్ : కుడుపూడి పార్ధసారధి

**ఎడిటోరియల్ అడ్వయిజరీ బోర్డ్**

సతీష్‌బాబు

పి.నవీన్

వి.ఎస్.ఎస్.కృష్ణకుమార్

బి.వి.వి.ఎస్.ఎస్. కామేశ్వరరావు

మేడపాటి శ్రీనివాసరెడ్డి

గణేష్

జె.రమేష్‌రాజా

దీక్షితుల సుబ్రహ్మణ్యం

**స్టేట్ బ్యూరో టీమ్**

ఎన్.రమేష్ (ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్)

జి. ప్రశాంత్ (శ్రీకాకుళం జిల్లా)

శేషగిరి (విజయనగరం జిల్లా)

అప్పలరాజు (విశాఖ జిల్లా)

వి.గణేష్ (పశ్చిమగోదావరి జిల్లా)

ప్రశాంతకుమార్ (కృష్ణా జిల్లా)

పి.మధు (గుంటూరు జిల్లా)

సురేష్‌బాబు (ప్రకాశం జిల్లా)

ఎస్.హరీష్‌కుమార్ (నెల్లూరు జిల్లా)

ఎన్. రమేష్‌కుమార్ (చిత్తూరు జిల్లా)

ఎస్. హుస్సేన్ (వైఎస్సార్ కడప, కర్నూలు అనంతపురం జిల్లాలు)



నవ్యాంధ్ర సారథి

మాస పత్రిక

సంపుటి : 7 సంచిక : 12 డిసెంబరు : 2022




ఒక చిన్న మొక్కను సంరక్షించి అది మహావృక్షంలా పెరిగేందుకు దోహదపడడం చిన్న మాటేం కాదు. దానికి పాదులు తీసి సమయానికి నీరు, తగిన ఎరువులు అందించాలి. వాతావరణ ప్రభావం దానిపై పడి అది దెబ్బ తినకుండా తగు ఏర్పాట్లు చేయాలి. దానిని కంటికి రెప్పలా కాపాడుకున్నప్పుడే అది సాధ్యమవుతుంది. అలాంటిది ఆ మొక్క విశ్వవిద్యాలయం అయితే.. ప్రతికూల పరిస్థితుల నుంచి దానిని కాపాడి పురోభివృద్ధి పథంలో పయనింప జేయాలంటే మొక్కవోని ధైర్య సాహసాలు, సమయజ్ఞత కావాలి. అవి పుష్కలంగా ఉండబట్టే ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం (అక్నూ) అభివృద్ధిని పరుగులు పెట్టించగలిగారు. ఆయన కృషితోనే యూనివర్సిటీకి "నాక్ బి ప్లస్ గ్రేడ్" సాధ్యమైంది. వృక్షం మహా వృక్షమై విశ్వ విద్యాలయం మహా విద్యాలయమై శాఖోపశాఖలుగా విస్తరించి అభివృద్ధి ఫలాలు అందరూ అందుకోవాలనే లక్ష్యంతో వైస్ ఛాన్సలర్ మొక్కావారు గమ్యం చేరుకున్నారనడంలో సందేహం లేదు. ఆయన హయంలో జరిగిన అనేకానేక కార్యక్రమాల ప్రగతిపై నవ్యాంధ్ర సారథి ప్రత్యేక సంచిక.


Edited & Printed, Published and Owned by : K. PARDHASARADHI

Regd. Off. : 19-2-1/410, Ramachandrarao Pet, H.Block, RAJAHMUNDRY - 533 105.

Corp. Off. : Royal Green City Apartments, Kanuru

VIJAYAWADA - 520 007, Krishna Dist. Cell : 90000 16802.

# విశ్వవిద్యాలయ చరిత్ర

విద్యారంగంలో గోదావరి జిల్లాలకు ఘనమైన చరిత్ర ఉంది. బ్రిటిషువారి పాలనాకాలంలో రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కాలేజీ, కాకినాడలోని పిఠాపురం మహారాజా కళాశాల (పి.ఆర్. కాలేజీ) గోదావరి జిల్లా వాసులకు ఉన్నత విద్యను అందించాయి. 1929 ప్రాంతంలో ఏర్పడిన ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిధిలో ఈ జిల్లాలు ఉండేవి. స్వాతంత్ర్యానంతర కాలంలో విద్యాలయాలు పెరిగాయి. చదువుకొనే విద్యార్థులూ పెరిగారు. వారికి సమర్థవంతమైన సేవలందించడంలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి తలకు మించిన భారం కాసాగింది. ఆ పరిస్థితుల్లో గోదావరి జిల్లాలకు ఒక ప్రత్యేకమైన విశ్వవిద్యాలయం ఉండాలనే భావన ఈప్రాంతీయుల్లో పెరిగింది. గత శతాబ్దం చివరి సంవత్సరాల్లో గోదావరి జిల్లాలకు విశ్వవిద్యాలయ సాధనకోసం విద్యాప్రదాత మింటే పద్మనాభం (భీమవరం) అధ్యక్షతన ఒక సమితి ఏర్పడింది. డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ (నరసాపురం), డాక్టర్ పి. చిరంజీవినీకుమారి (కాకినాడ), వై.ఎస్. నరసింహారావు, జాస్తి జనార్ధనరావు (రాజమహేంద్రవరం), మంగెన వెంకట సత్యనారాయణ మూర్తి (మలికిపురం), డాక్టర్ తమ్మయ్య (పెనుగొండ) తదితర విద్యావేత్తలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, కరస్పాండెంట్లు, మేధావి వర్గం ఇందులో సభ్యులు. వారు సాగించిన ఉద్యమానికి తోడు జక్కంపూడి రామ్మోహనరావు నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి విశ్వవిద్యాలయ స్థాపనకు విశేషంగా కృషి చేశారు. ఫలితంగా 2006 ఏప్రిల్ 22న రాజానగరం మండలం వెలుగుబంద ప్రాంతంలో జాతీయ రహదారిని ఆనుకొని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేశారు. తూర్పు చాళుక్యుల వైభవానికి ప్రతీకగా చాళుక్య ద్వారంతో, ఆదికవి నన్నయ భట్టారకుని విగ్రహంతో రాజరాజ నరేంద్రనగర్‌గా విశ్వవిద్యాలయ ప్రాంగణం స్వాగతం పలుకుతోంది. 115 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ విశ్వవిద్యాలయం 450 అనుబంధ కళాశాలలకు సేవలందిస్తోంది. తెలుగు రాష్ట్రాలలో కొత్తగా ఆవిర్భవించిన విశ్వవిద్యాలయాల్లో అతిపెద్దదిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఖ్యాతి గడించింది.

తొలినాళ్ళలో రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆవరణలోని భవనాలు, జయకృష్ణపురంలోని అద్దె భవనాల్లో స్పెషల్ ఆఫీసర్ ఆచార్య చొప్పల రత్నం ఆధ్వర్యంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం కార్యనిర్వహణ ప్రారంభమైంది. మొదటి ఉపకులపతిగా ఆచార్య కందుల నిరూపరాణి విశ్వవిద్యాలయానికి ఆచార్యుల నియామకం చేపట్టి కోర్సులను ప్రారంభించారు. 2011లో కాకినాడ జేఎన్‌టీయూ ఉపకులపతి ఆచార్య అల్లం అప్పారావు రెండు మాసాలు ఇన్‌ఛార్జి వీసీగా ఉన్నారు. ఆయన హయాంలో యూనివర్సిటీ స్థలంలో ఆదికవి నన్నయ విగ్రహ ప్రతిష్ఠాపన, రెండు గదుల నిర్మాణం పూర్తయింది. విశ్వవిద్యాలయం సొంత భవనాల్లో ఎంఏ ఇంగ్లీషు, తెలుగు తరగతుల బోధన ప్రారంభమైంది. 2012లో ఉపకులపతిగా నియమితులైన ప్రొఫెసర్ పి.జార్జివిక్టర్ ఉభయ గోదావరి జిల్లాల్లోని కళాశాలలను



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలుగా తీసుకురాగలిగారు. ఆయన 2013లో వర్సిటీ ప్రాంగణంలో రోడ్లు, భవన నిర్మాణాలను ప్రారంభించారు. రోడ్లకు ఇరువైపులా క్రమబద్ధంగా చెట్ల పెంపకం చేపట్టారు. 2014లో రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల నుంచి విశ్వవిద్యాలయాన్ని పూర్తి స్థాయిలో స్వంత స్థలంలోకి తీసుకువచ్చారు. 2017లో ఉపకులపతిగా వచ్చిన ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు 'అక్నా'కు యూజీసీ 12బి స్టేటస్ సంపాదించారు. అంతేకాకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తున్న కాకినాడ, తాడేపల్లిగూడెం పీజీ సెంటర్లను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోకి తీసుకువచ్చారు.

## ప్రారంభ వికాసాలు

**సింధువును చేరి బిందువు సింధువగును !**
**ధ్యేయమును బట్టి ప్రతిపని దివ్యమగును !!**




అవును. సంకల్పశుద్ధి సమున్నత కార్యాలకు పునాది. ఏప్రిల్ 22-2006. ఆరోజు ప్రపంచ ధరిత్రీ దినోత్సవం. ఉభయ గోదావరి జిల్లాల ప్రజల మనసులు ఉప్పొంగేలా, సంతోషించేలా విద్యార్థి లోకానికి సమ్మోహనం కలిగేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని రాజమహేంద్రవరంలో అదేరోజు స్థాపించింది. నాటి ముఖ్యమంత్రి వర్యులు డా॥ వై.యస్. రాజశేఖర రెడ్డి గారి అమృత హస్తాలతో, మంత్రివర్యులు శ్రీ జక్కంపూడి రామ్మోహన రావు గారి సత్సంకల్పంతో, గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి సభ్యుల ఆశయంతో జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న 115 ఎకరాల స్థలంలో శంకుస్థాపన జరిగింది. రాజానగరం మండలం వెలుగుబంద ప్రాంతం విద్యాపరీమళానికి ఆవాసమైంది. చాళుక్య ద్వారంతో, తెలుగు కవిత్వానికి ఆద్యుడైన నన్నయ భట్టారకుని విగ్రహ దర్శనంతో, రాజరాజ నరేంద్ర నగర్‌గా తూర్పు చాళుక్యుల రాజ్యవైభవానికి ఒక ప్రతిబింబంగా దర్శనమిస్తుంది. 450 అనుబంధ కళాశాలలతో ఉభయ తెలుగు రాష్ట్రాలలో అతి పెద్ద విశ్వవిద్యాలయంగా సేవలందిస్తోంది.

# పూర్వ ఉపకులపతులు



ప్రొ॥ నిరూపారాణి



బీలా సత్యనారాయణ



అల్లం అప్పారావు



ఎమ్.జి.గోపాల్, ఐఎఎస్



డా॥ సాంబశివరావు, ఐఎఎస్




ప్రొ॥ జార్జ్ విక్టర్



ప్రొ॥ ఇ.ఎన్.ధనుంజయరావు



ముద్రు ముత్యాల నాయుడు



ప్రొ॥ ఎస్.రామకృష్ణారావు

# పూర్వ ఉపకులపతుల వివరాలు



ప్రొ॥ ఎ.వి. ప్రసాద రావు



ప్రొ॥ పి.సురేష్ వర్మ



మొక్కా జగన్నాధరావు

# పూర్వ ఆచార్యుల వివరాలు



ప్రొ॥ ఎ.నాగేశ్వరరావు



ప్రొ॥ ఎన్‌బిఆర్ మోహన్‌రావు



ప్రొ॥ డిఎస్‌వివిడి ప్రసాద్



ప్రొ॥ కె.రఘుబాబు



ప్రొ॥ కె. శ్రీ రమేష్



ప్రొ॥ ఎ.నరసింహారావు

# పూర్వ ఆచార్యులు



డా॥ టి. మురళీధర్



ప్రొ॥ టి.అశోక్



ప్రొ॥ ఎస్. టేకి



ప్రొ॥ బి.గంగారావు



# గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి

గోదావరి జిల్లాలకు ఒక విశ్వవిద్యాలయం కావాలనేది ఎప్పటినుండో ఉన్న ఒక బలమైన కోరిక. సుమారుగా పదేళ్ళపాటు ప్రయత్నం జరుగుతూనే ఉంది. భీమవరంలోని ప్రముఖ విద్యాప్రదాత శ్రీ మింటే పద్మనాభం గారి అధ్యక్షతన నరసాపురం నుండి డా॥ చినమిల్లి సత్యనారాయణ రావు గారు, కాకినాడ నుండి 'డా॥ చిరంజీవినీ కుమారి గారు, రాజమండ్రి నుండి శ్రీ వై.ఎస్. నరసింహారావు గారు, శ్రీ జాస్తి జనార్ధనరావు గారు, మలికిపురం నుండి శ్రీ మంగెన వేంకట సత్యనారాయణ మూర్తి గారు, పెనుగొండ నుండి డా॥ తమ్మయ్య గారు మొదలైన ప్రముఖ విద్యావేత్తలు, కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్, మేధావి వర్గం గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితిగా ఏర్పడి ఉద్యమాన్ని నడిపించారు. గోదావరి జిల్లాలలో అన్ని కళాశాలల నుండి, ప్రాంతాలనుండీ సమావేశాలు, సభలు, ర్యాలీలు నిర్వహించి ముక్తకంఠంతో నినదించారు. ఫలితంగా ప్రభుత్వం సద్భావనతో ఆలోచించింది. మేధావి వర్గానికి శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు గారి రాజకీయ నాయకత్వం బలాన్నిచ్చింది. ఆయన నాటి ముఖ్యమంత్రి డా॥ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారితో చర్చించారు. అపర భగీరథుడై ఒక తపస్సుగా విశ్వవిద్యాలయ సాధనకై కృషి చేసారు. ఫలితంగా సాధన సమితి ఉద్దేశాలు, ఆశయాలు నెరవేరాయి. విశ్వవిద్యాలయ స్థాపనకు అంకురార్పణ జరిగింది.

**ప్రారంభం :**

ఆచార్య చొప్పల రత్నం గారు స్పెషల్ ఆఫీసర్‌గా రాజమండ్రి ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఆవరణలోని భవనాలు, జయకృష్ణపురంలోని కొన్ని అద్దె భవనాల్లో విశ్వవిద్యాలయ కార్యనిర్వహణ ప్రారంభమైంది. ప్రారంభంలో మూడేళ్ళపాటు మొదటి ఉపకులపతిగా ఆచార్య కందుల నిరూపరాణి గారు ఆచార్య నియామకాల్ని చేసి కోర్సులు ప్రారంభించారు. 2011లో కాకినాడ జె.ఎన్.టి.యుకి ఉప కులపతిగా ఉన్న ఆచార్య అల్లం అప్పారావు గారు నన్నయ విశ్వవిద్యాలయానికి రెండు మాసాలు ఇన్‌ఛార్జ్ వి.సి.గా ఉన్న సమయంలో వెలుగుబందలోని స్వంత స్థలంలో నన్నయ భట్టారకుని విగ్రహాన్ని ప్రతిష్ఠించి రెండు గదుల కార్యాలయాన్ని నిర్మాణం కావించారు. ఇక్కడ ఈ నేలపై మొదటిసారిగా ఎం.ఏ. ఇంగ్లీషు, తెలుగు తరగతుల బోధన జరిగింది. 2012లో ఉపకులపతిగా బాధ్యతలను చేపట్టిన ఆంధ్ర విశ్వవిద్యాలయ ఫిలాసఫీ ప్రొఫెసర్ పసలపూడి జార్జ్ విక్టర్ గారు 2012లో ఉభయ గోదావరి జిల్లాలలోని కళాశాలలను నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలుగా తీసుకొచ్చారు. 2013లో స్వంత స్థలంలో రోడ్లు, భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. చిరకాలం నీడనిచ్చే మర్రి, రావి, వేప చెట్లను రోడ్లకు ఇరువైపులా ఒక ప్రణాళికతో ప్రతి ఆచార్యుని చేత నాటించారు. 2014లో విశ్వవిద్యాలయాన్ని రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల నుండి పూర్తిగా స్వంత స్థలంలోనికి తీసుకొచ్చారు.

2017లో ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలు నాయుడు గారి సారథ్యంలో యు.జి.సి. 12 బి స్టేటస్‌ని సముపార్జించుకోవడంతో పాటుగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడుస్తున్న కాకినాడ, తాడేపల్లి గూడెం పి.జి. సెంటర్లను నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోనికి తీసుకొని వచ్చారు.

**ప్రస్తుతం :**

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూగర్భ శాస్త్ర ఆచార్యునిగా సుమారుగా మూడు దశాబ్దాలు విశేషమైన ప్రతిభా సేవలను అందించిన ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు 2020 జనవరి 10వ తేదీన నన్నయ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతల్ని చేపట్టారు. తక్షణమే విశ్వవిద్యాలయానికి నేక్ మరియు ఐ.ఎస్.ఒ. గుర్తింపులను తీసుకుని రావడానికి సంబంధించిన కార్యాచరణలో నిమగ్నమై విశ్వవిద్యాలయాన్ని బోధన, పరిశోధనల్లో మెరుగైనదిగా

తీర్చిదిద్దే పనిలో కృషి చేస్తున్నారు.

**విశ్వవిద్యాలయ కళాశాలలు :**

ఆర్ట్స్ మరియు కామర్స్ కళాశాలలో 9 కోర్సులు, సైన్స్ మరియు టెక్నాలజీ కళాశాలలో 12 కోర్సులు, ఇంజనీరింగులో 4 విభాగాలు, విద్యాకళాశాలలో 2 విభాగాలు, కానవరం యోగా సెంటర్ అనుబంధంతో యోగ విజ్ఞానంలో ఒక ఏడాది, డిప్లమో కోర్సులు ఉన్నాయి. ఈ ఏడాది యు.జి.సి. సౌజన్యంతో మరికొన్ని పి.జి. డిప్లమో కోర్సులు ప్రారంభం కానున్నాయి.

**పి.జి. సెంటర్లు :**

కాకినాడలోని మల్లాడి సత్యలింగం నాయకర్ (ఎం.ఎస్.ఎన్) పి.జి. సెంటర్ 7 కోర్సులతో, తాడేపల్లి గూడెం పి.జి. సెంటర్ 5 కోర్సులతో విద్యాసేవల్ని అందిస్తున్నాయి.

## గోదావరి విశ్వవిద్యాలయ సాధన సమితి

### (వివిధ కళాశాలల కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్ మరియు విద్యావేత్తలు)

1. శ్రీ మెంటే పద్మనాభం - రాజ్యసభ సభ్యులు (మాజీ) భీమవరం
2. డా॥ టి.చిరంజీవి కుమారి - కాకినాడ
3. డా॥ కె.రామచంద్రరాజు - పెనుగొండ
4. శ్రీ ఎమ్.వి.వి.సత్యనారాయణ - గొల్లల మామిడాడ
5. శ్రీ పోతుల విశ్వం - కాకినాడ
6. శ్రీ గోకరాజు వేంకట నరసింహరాజు - భీమవరం
7. డా॥ చినమిల్లి సత్యనారాయణ రావు - నరసాపురం
8. శ్రీ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు) - అనపర్తి
9. శ్రీ మాగంటి సుభాష్ చంద్రబోస్ - ఏలూరు
10. శ్రీ మంగెన వేంకట సత్యనారాయణ మూర్తి - మల్కిపురం
11. శ్రీ వి.సీతారామరాజు - కాకినాడ
12. డా॥ ఎమ్.రంగారావు - తాడేపల్లి గూడెం
13. శ్రీ అద్దేపల్లి శ్రీధర్ - రాజమహేంద్రవరం
14. శ్రీ అలుగు ఆనందశేఖర్ - జంగారెడ్డిగూడెం
15. ఆచార్య బి.జనార్ధన రెడ్డి - భీమవరం
16. డా॥ జి. తమ్మయ్య - పెనుగొండ
17. శ్రీ ఎస్. కోటేశ్వరరావు - ఏలూరు
18. శ్రీమతి కె. అరుణ - తణుకు
19. డా॥ కోరుకొండ వేంకటస్వామి - రాజమహేంద్రవరం
20. శ్రీమతి ఎ. లలితాదేవి - నరసాపురం
21. శ్రీ వై.ఎస్. నరసింహారావు - రాజమహేంద్రవరం
22. శ్రీ జాస్తి జనార్ధన మూర్తి - రాజమహేంద్రవరం
23. శ్రీ చావా రామకృష్ణ - శాసనసభ్యులు (మాజీ) - నల్లజర్ల

# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం చిహ్నం – సందేశం

## సూర్యోదయం:

నిర్మలమైన నీలిమేఘాల మధ్య ఉషోదయం !

ఉదయిస్తున్న సూర్యుడు వికసిస్తున్న విద్యార్థికి ప్రతీక. చదువుల్లో వెలుగై, విలువల్తో రాణించి

సమాజానికి ఉపయోగపడే విద్యార్థిలోకం తరగతి గదుల్లో నిర్మాణం కావాలనే ఆశయానికి సంకేతం !!

## వలయాలు :

భారత జాతీయ పతాకంలోని మూడు వర్ణాలు – మొదటి వలయం. అందులో శిరోభాగాన అశోకుని ధర్మచక్రం. ఒకరోజు మనిషి పరిశ్రమకు కాలచక్రంలో 24 గంటలు – ధర్మచక్రంలో 24 ఆకులు . చక్రం పారిశ్రామిక వృద్ధికి సంకేతం. చక్రం మానవ ప్రగతికి చిహ్నం. కాల స్వరూపం. అశోకుని ధర్మచక్రం చివరికి ధర్మమే, సత్యమే జయిస్తుందనే సంబోధనను కలిగి ఉంది.

రెండవ వలయం చతుష్షష్టి కళలకు ప్రతీక. 64 పుష్పాలు – 64 కళలు. సంగీతం, కవిత్వం, శిల్పం, చిత్రలేఖనం, నాట్యం, క్రీడలు, చదరంగం, గణితం, యంత్ర జ్ఞానం, నిర్మాణాలు, శాస్త్ర పఠనం .... – మొదలైన 64 కళలు మనిషిని మనీషిగా (బుద్ధిమంతునిగా), పరమానంద స్వరూపునిగా తీర్చిదిద్దుతూ సంతృప్తిని, ప్రశాంతతను అందిస్తున్నాయి. ఎరుపు, ఆకుపచ్చ, ముదురు నీలం ప్రాథమిక వర్ణాలు. జాతీయ పతాకాన్ని ప్రతిబింబిస్తున్నాయి. వాటి నడుమ తెలుగు, ఆంగ్ల భాషలలో విశ్వ విద్యాలయం పేరు దర్శనమిస్తోంది.

## బోధివృక్షం (రావిచెట్టు) :

అది ఆధ్యాత్మిక సంకేతం. బుద్ధుని జ్ఞానోదయానికి, అష్టాంగ మార్గ బోధనకు వేదిక. దాని కాండ భాగం ఒకటి చిన్ముద్ర. మూడు వ్రేళ్ళు – మనసా, వాచా, కర్మణా ఆచరించగలిగితే తర్జని (చూపుడు వేలు), అంగుష్ఠం (బొటనవ్రేలు) లో కలిసి ఆత్మ – పరమాత్మ అభేదాన్ని సాధించి అద్వైత తత్వంతో మనిషి మహాత్ముడై దైవత్వం స్థాయికి చేరుతాడని తెలియజేస్తూ, ఆ సారాంశాన్ని గురువు శిష్యునికి అందించటం దానిని విద్యార్థి తన చేతితో అందుకోవటం కనిపిస్తుంది.

జ్ఞానం నిరంతర సముపార్జనమైంది. తరగతి గదుల్లో మెల్లగా మొదలైన చదువు అత్యుత్తమ గ్రంథ పఠనంతో, లౌకిక పరిజ్ఞానంతో, పరిశోధనలతో, అనుభవంతో రాణించి పరిపూర్ణ మానవ వికాసానికి కారణమవుతుంది. ఆ చెట్టుకున్న ఆకులు కొన్ని లేత, కొన్ని ముదురు పచ్చని, కొన్ని పరిపక్వమై పండిన రంగులో కనిపిస్తూ మనిషి విజ్ఞాన స్థాయిలను తెలియజేస్తున్నాయి. అంతేకాక పర్యావరణ హితమైన వృక్షజాతికి రావిచెట్టు సంకేతం.

## చాళుక్య ద్వారం :

రాజమహేంద్రవురాన్ని రాజధానిగా చేసుకొని ఆంధ్రదేశాన్ని పరిపాలించిన తూర్పు చాళుక్యుల కోటలోనికి ప్రవేశించే మార్గం చాళుక్య ద్వారం. అది వారి నిర్మాణ కళకు చాళుక్య శిల్పానికి తార్కాణంగా చాళుక్య భీమవరపు కోట (సామర్లకోట), దక్షారామ భీమేశ్వరాలయాల నిర్మాణాలలో

కనిపిస్తుంది. ఆ నమూనాను విశ్వవిద్యాలయ ప్రవేశ ద్వారంగా నిర్మించి విశ్వ విద్యాలయ స్థలాన్ని 'రాజరాజ నరేంద్ర నగర్' గా నామకరణం చేశారు. ఆ ద్వారంలోంచి ఒక ప్రగతి పథం, పర్వ త ప్రాంతంలో సహజమైన ఎర్రనేల వృక్ష సంపదకు ఆవాసంగా కన్పిస్తాయి.

## నదీతీరం :

పావన గోదావరి నదికి తూర్పు ముఖం రాజమహేంద్రి నగరం. పుణ్యగోదావరి గౌతమీగంగలో స్నానమాచరించి, నీటిని తీసుకొని పైకి వస్తాం. అవిగో నాలుగు మెట్లు. ధర్మార్థ కామ మోక్షాలనే చతుర్విధ పురుషార్థాలు !

ధర్మబద్ధమైన జీవితం – ప్రవర్తన
ధర్మబద్ధమైన అర్థం – సంపాదన
ధర్మబద్ధమైన కాంక్ష – గృహస్థాశ్రమం

ఈ మూడు ధర్మబద్ధమైనవుడు మోక్షం సాకారమౌతుందని జీవితానికి ఒక సరైన దారి ఏర్పడుతుందని సందేశం.

## పూర్ణకుంభం !

పూర్ణకుంభం ఆంధ్రుల రాజ చిహ్నం. కలశం భగవద్రూపం. పూర్ణకుంభం పరిపూర్ణ వ్యక్తిత్వానికి ఉదాహరణ. దాని మీద ఉన్న మూడుగీతలు బాల్యం, వార్ధక్యం – మనిషి జీవితం ! కమలం విజ్ఞాన వికాసాలకి ప్రతీక. సూర్యోదయానికి వికసించిన కమలం జ్ఞాన సముపార్జనతో విజ్ఞాని అవుతున్న విద్యార్థికి ప్రతీక !

## తాళపత్రం !

సమస్త భారతీయ ప్రాచీన వాఙ్మయం తాళపత్ర లిఖితమై ఉంది. చతుర్వేదాలతో సమంగా మహాభారతాన్ని పంచమ వేదంగా, విజ్ఞాన సర్వస్వంగా భారతీయులు గౌరవించారు. ఐదు తాళ పత్రాలు ఐదు వేదాలకు ప్రతీకలు. సంస్కృత మహాభారతాన్ని అష్టాదశ (18) పర్వాలుగా విభజించి రెండున్నర పర్వాల రచనతో తెలుగు కవిత్వానికి ఆద్యుడయ్యాడు నన్నయ భట్టారకుడు. దానికి గౌతమీ తీరం వేదికైంది. నిత్య సత్యవచనుడైన నన్నయ పేరుతో విశ్వవిద్యాలయానికి నామకరణం జరిగింది. ఆ తాళపత్రంపై ఒక ఉపనిషద్వాక్యం' సర్వత్ర విద్యయా వర్ధతే ప్రజా' విద్యను అన్ని తావుల అందించ గలిగితే సమస్త జనులు అభివృద్ధి చెందుతారనేది ఆ వాక్య సారాంశం !!


## ఆశయం :

శ్రమలో, కర్తవ్యంలో, బోధనలో, శోధనలో, విద్యలో, వినయంలో మనిషికి లౌకిక, ఆధ్యాత్మిక సందేశాన్నిస్తూ విద్యా పరిపూర్ణత్వాన్ని గోచరించే రూపంలో విశ్వవిద్యాలయ చిహ్నం మనకు ఆహ్లాదంగా దర్శనమిస్తుంది. చిహ్నంలోని ప్రతీకల ద్వారా సమున్నత సందేశాన్ని అందిస్తోంది. ఆ సారాంశాన్ని అందిపుచ్చుకొని ఆచరించటమే మన కర్తవ్యం !!



# ఆదికవి అభివృద్ధి ఆచార్యుడు ..

# మొక్కా జగన్నాథరావు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు కృషి ఎంతో విశేషమైనది. విశ్వవిద్యాలయానికి ఉండాల్సిన పరిపూర్ణతను జగన్నాథరావు తీసుకువస్తూ నన్నయను ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరును పరిశీలిద్దాం. గోదావరి సాధన సమితి కృషి ఫలితంగా, ప్రజల అభీష్టం మేరకు ఏర్పడినది ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం. ఎన్నో బాలారిష్టాలను ఎదుర్కొని అద్దె భవనాల్లో నుండి స్వస్థలానికి వచ్చి క్రమంగా అభివృద్ధి దిశగా ఈ విశ్వ విద్యాలయం పయనిస్తుంది. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చి విద్యార్థులు ఈ విశ్వవిద్యాలయంలో చదువుకుంటున్నారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నాయకత్వంలో విశ్వవిద్యాలయం ప్రగతి పథంలో ముందుకు సాగుతోంది. కోవిడ్ సంక్షోభంలో కూడా ఆన్లైన్ ప్లాట్ఫాంలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకుని విద్యార్థులకు మెరుగైన విజ్ఞానాన్ని విద్యను అందించారు. తక్కువ కాలంలో ఎక్కువ ఆన్లైన్ సదస్సులను వెబినార్ల పేరుతో నిర్వహించడంతో ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులు విశ్వవిద్యాలయం సొంతమయ్యాయి. నాక్ గుర్తింపు తీసుకురావడం ద్వారా విశ్వవిద్యాలయ భవిష్యత్ మరింత బాగుంటుందని విశ్వవిద్యాలయానికి సమృద్ధిగా నిధులు వస్తాయని వీసీ ఆకాంక్షించి నాక్ సాధనకు కృషి చేస్తున్నారు. నాక్ లో మంచి గ్రేడ్ వస్తే రూసా నిధులు తీసుకువచ్చి విశ్వవిద్యాలయాన్ని విశ్వవిద్యాలయానికి అవసరమైన వనరులను, వసతులను సమకూర్చి వచ్చునని, డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ప్రారంభించవచ్చునని విశ్వవిద్యాలయానికి అవసరమైన ప్రగతి ప్రణాళికలను రచిస్తున్నారు. వీసీ గా ఆచార్య మొక్కా జగన్నాథరావు బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న తీరుపై ఓ లుక్ వేద్దాం...



**1. కోవిడ్ సంక్షోభంలో సమర్థవంతమైన పాలన :**

పరీక్షల నిర్వహణ, ఆన్లైన్ క్లాసులు, శానిటేజేషన్

**2. 100 వెబినార్స్ :**

కోవిడ్ కాలంలో వర్సిటీలోని అన్ని విభాగాలు 100 పైగా వెబినార్స్ నిర్వహించాయి.

**3. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ :**

తక్కువ కాలంలో ఎక్కువ వెబినార్స్ నిర్వహణ.

**4. ఐ.ఎస్.ఓ :**

ఐ.ఎస్.ఓ 9001 – 2015 గుర్తింపు సాధన.

**5. ఎ.ఐ.సి.టి.ఇ :**

ఇంజనీరింగ్, ఎం.బి.ఏ కోర్సులకు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు సాధన.

**6. క్రీడాభివృద్ధి :**

తొలిసారిగా నన్నయకు కేంద్రప్రభుత్వ నిధులు, క్రీడాభివృద్ధికి రూ. 8 కోట్లు పైగా నిధులు.

**7. సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలు :**

కోవిడ్ లో 24/7 ఆన్లైన్ కౌన్సిలింగ్ సేవలు, ప్రస్తుతం పూర్తి స్థాయి సెంటర్.

8. నన్నయ భారతి (దాతలు సమర్పించిన 11000 పుస్తక భాండాగారం), నన్నయ అధ్యాయన కేంద్రం

**9. జె.సోర్ట్, జె.గేట్ :**

అపరమిత ఆన్లైన్ విద్యాసంపదను కొనుగోలు చేసి విద్యనందిస్తూ, పరిశోధనకు సహకారం.

**10. నన్నయవాణి :**

విశ్వవిద్యాలయాల స్థాయిలో తొలి తెలుగు వార పత్రిక నన్నయవాణి స్థాపన.

**11. వినిమయ :**

లెక్చర్ క్లబ్, ఒకరి నుండి మరోకరికి పరిశోధనలు, విజ్ఞాన భావ ప్రసార వేధిక.

**12. నన్నయ విజ్ఞాన భారతి :**

జాతియ స్థాయి ప్రమాణాలతో సైన్స్ జర్నల్ నన్నయ విజ్ఞాన భారతి.

**13. వినూత్న :**

స్పృహ – సైకాలజీ అలుమ్ని సహకారంతో ఓపెన్ ఎయిర్ క్లాస్ రూమ్ ఏర్పాటు.

**14. ఇంకుడు గుంటలు :**

భూగర్భ జలాల పెంపుకు నన్నయ ప్రాంగణంలో 40 ఇంకుడు గుంటలు త్రవ్వించారు.

**15. ప్రకృతి ఒడి నన్నయ:**

విస్తరమైన మొక్కలు నాటడం, వర్సిటీనికి సుందరవనంగా తీర్చిదిద్దడం.

**16. దాతల ఆహ్వానం:**

దాతల సహకారంతో ఆర్.ఓ వాటర్ ప్లాంట్స్, సిమెంట్ బల్లలు మొదలైనవి.

**17. నాక్ ఎస్.ఎస్.ఆర్ :**

విశ్వవిద్యాలయానికి ఎంతో అవసరమైన నాక్ ఎస్.ఎస్.ఆర్ సమర్పించాం.

**18. ఇంటర్నెషనల్ స్టూడెంట్ పోర్టల్ :**

అంతర్జాతీయ విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు.

**19. స్టూడెంట్ క్లబ్స్ :**

వాల్ జర్నల్ నిర్వహణ, విద్యార్థులలో విజ్ఞాన, సృజనాత్మక ఆలోచనల వేధిక

**20. అభివృద్ధి పనులు :**

రాజమహేంద్రవరం ప్రాగణంలో సివిల్ మెకానికల్ భవనాన్ని నిర్మించారు, కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. తాడేపల్లిగూడెంలో పార్మాసి కళాశాల భవనం, హాస్టల్ భవనాలు ప్రారంభ దశలో ఉన్నాయి.


# ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రాంగణ కళాశాలల విశేషాలు

## యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ & కామర్స్




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాగణంలో నాలుగు కళాశాలలు ప్రధానమైనవి. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, విద్యా కళాశాల (ఉపాధ్యాయ శిక్షణ)  ఈ సంచికలో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాలలోని విభాగాల విశేషాలు. విశ్వవిద్యాలయ ప్రారంభం నుంచి నెలకొల్పిన కోర్సులతో 2006 నుండి ఒకే కళాశాలగా ఉన్న విధానాన్ని అనేక కొత్త కోర్సులు, విభాగాలు ఏర్పాడిన తరువాత 2013 నుండి ఈ కళాశాలలు ప్రత్యేక వ్యవస్థలుగా ఏర్పాడ్డాయి. జెస్టోర్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాణ్యమైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా పొందే సదుపాయం ఉంది. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధాలయంలో అన్ని విభాగాలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఎన్.ఎస్.ఎస్, స్పోర్ట్స్, యోగా విభాగాలలో ఆర్ట్స్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తున్నారు. విద్యార్థులకు హాస్టల్, యూనియన్ బ్యాంక్, హాస్పటల్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. యూజీసీ కొన్ని సర్టిఫికెట్టు కోర్సులను ఈ ఏడాది నుండి అందిస్తుంది.





# యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్












ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాగణంలో నాలుగు కళాశాలలు ప్రధానమైనవి. ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల, సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, విద్యా కళాశాల(ఉపాధ్యాయ శిక్షణ)  ఈ సంచికలో ఇంజనీరింగ్ కళాశాలలోని విభాగాల విశేషాలు. విశ్వవిద్యాలయ ప్రారంభం నుంచి నెలకొల్పిన కోర్సులతో 2006 నుండి ఒకే కళాశాలగా ఉన్న విధానాన్ని అనేక కొత్త కోర్సులు, విభాగాలు ఏర్పాడిన తరువాత 2013 నుండి ఈ కళాశాలలు ప్రత్యేక వ్యవస్థలుగా ఏర్పాడ్డాయి. జెగేట్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాణ్యమైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా పొందే సదుపాయం ఉంది. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంధాలయంలో అన్ని విభాగాలకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఎన్.ఎస్.ఎస్, స్పోర్ట్స్, యోగా విభాగాలలో ఇంజనీరింగ్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తున్నారు. విద్యార్థులకు హాస్టల్, యూనియన్ బ్యాంక్, హాస్పటల్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. యూజీసీ కొన్ని సర్టిఫికెట్టు కోర్సులను ఈ ఏడాది నుండి అందిస్తుంది.

# యూనివర్సిటీ కాలేజ్ సైన్స్ & టెక్నాలజీ











ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాగణంలో నాలుగు కళాశాలలు ప్రధానమైనవి . ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల , సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, విద్యా కళాశాల ( ఉపాధ్యాయ శిక్షణ ) ఈ సంచికలో సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలోని విభాగాల విశేషాలు. విశ్వవిద్యాలయ ప్రారంభం నుంచి నెలకొల్పిన కోర్సులతో 2006 నుం ఒకే కళాశాలగా ఉన్న విధానాన్ని అనేక కొత్త కోర్సులు, విభాగాలు ఏర్పాడిన తరువాత 2013 నుండి ఈ కళాశాలలు ప్రత్యేక వ్యవస్థలుగా ఏర్పాడ్డాయి. సైన్స్ కళాశాల ఆచార్యులు మైనర్ , మేజర్ ప్రాజెక్టులను నిర్వహించడం కీలక పాత్రను పోషిస్తున్నారు. జెస్టోర్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉ న్న నాణ్యమైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా పొందే సదుపాయం ఉంది. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో అన్ని విభాగాలకు అవసరమై న పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఎన్.ఎస్.ఎస్, స్పోర్ట్స్, యోగా విభాగాలలో ఆర్ట్స్ విద్యార్థులు తమ ప్రతిభను కనపరుస్తున్నారు . విద్యార్థుల కు హాస్టల్ , యూనియన్ బ్యాంక్ , హాస్పటల్ వంటి సౌకర్యాలు ఉన్నాయి . యూజీసీ కొన్ని సర్టిఫికెట్లు కోర్సులను ఈ ఏడాది నుండి అందిస్తుంది.

# యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్













# నన్నయవాణి




"వార్తయందు జగము వర్తిల్లు చున్నది, యదియు లేనినాక యవిలజనులు నంధకారమగ్న లగుదురు గావున, వార్త నిర్వహింప వలయు: బతికి" – అన్నారు. ఆంధ్రమహాభారతంలో నన్నయ భట్టారకుడు. "పత్రిక యొక్కటున్న పదివేల సైన్యము పత్రికొక్కటున్న మిత్ర కోటి... ప్రజకు రక్షలేదు పత్రిక లేకున్న వాస్తవమ్ము నార్ల వారి మాట" అన్నారు ప్రసిద్ధ పాత్రికేయులు నార్ల వెంకటేశ్వరరావు గారు. "అక్షర రూపం దాల్చిన సిరా చుక్క – లక్ష మెదళ్లకు కదలిక" అంటారు. ప్రజాకవి కాళోజి నారాయణరావు గారు. ఈ విధంగా ఎందరో మహనీయులు పత్రిక అవశ్యకతను, ఔనత్యాన్ని తెలియజేసారు. ప్రజా చైతన్యానికి, సమాజ అభివృద్ధికి సమాచార వ్యవస్థ ప్రధాన భూమికను పోషిస్తుంది. అది ప్రింట్ మీడియా అయిన ఎలక్ట్రానిక్ మీడియా అయిన సమాజంలో సమాచార వ్యవస్థకు ఉన్న శక్తి ఎంతో గొప్పది. పూర్వం పావురాలను, బాణాలను, గుర్రాలను, శిలాశాసనాలను సమాచార సాధనాలుగా ఉపయోగించేవారు, తరువాత మన గ్రామాల్లో ఐతే డబ్బుతో రముక వేసి సమాచారం అందించే పరిస్థితులను మనం చూసాం. ఆదిమ పరిస్థితుల నుండి ఆధునిక ప్రపంచంలోకి విప్లవాత్మక మార్పులు తెచ్చుకొన్న వ్యవస్థలో సమాచార వ్యవస్థ ప్రథమ స్థానంలో ఉంది. నేటి ఆధునిక యుగంలో ప్రపంచ సమాచారం మన అరచేతిలో ఉంటుంది. ప్రపంచ వ్యాప్తంగా మీడియా ఎంత చైతన్యాన్ని కలిగిస్తుందో మనం చూస్తున్నాం. సమాజ అభివృద్ధిలోను, సమాజ చైతన్యంలోను మీడియా కీలక పాత్రను పోషిస్తుంది. విశ్వవిద్యాలయాలు కూడా స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన ఒక ప్రత్యేక సమాజంగానే కొనసాగు తుంటాయి. విశ్వవిద్యాలయాల సమాచారాన్ని దినపత్రికలు, టీవీ ఛానల్స్ ఇతర సమాచార మాధ్యమాల ద్వారా తెలుసు కుంటున్నాం . ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయాల చరిత్రలో విశ్వవిద్యాలయ స్థాయిలో తొలితెలుగు వారపత్రికగా "నన్నయ వాణి" ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి ప్రారంభ మైంది.

పరిశోధకులు , విద్యావేత్త, విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు ఉన్నత ఆలోచనలతో గాంధీ జయంతి సందర్భంగా 2020న "నన్నయవాణి" వారపత్రికను స్థాపించారు. ప్రస్తుతం గౌరవ సంపాదకులుగా ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు, ప్రధాన

సంపాదకులుగా కుల సచివులు ఆచార్య తుపాకుల అశోక్, సంపాదకులు గా తెలుగుశాఖ సహాయాదార్యులు డా.తలారి వాసు, పి.ఆర్.వో ఆనంద్ వ్యవహరిస్తున్నారు . ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం మీడియా సెల్ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం "నన్నయవాణి" వారపత్రిక ఆన్లైన్ లో విడుదల అవుతుంది. ప్రతి సోమవారం నాలుగు పేజీలతో విడుదల అయ్యే ఈ పత్రికలో కేవలం విశ్వవిద్యాలయ సమాచారం ఇవ్వడం మాత్రమే కాకుండా మంచి సంపాదకీయం, పుస్తక సమీక్ష, ప్రతిభావాణి, మంచి మాట, ఉపకులపతి ఉవాచ, విద్యార్థి లోకం, స్ఫూర్తి, ముఖాముఖీ, మన కళాశాలలు మరియు ప్రత్యేక కథనాలు వంటి శీర్షికలతో అన్ని రకాల విద్య, విజ్ఞాన సమాచారాలను అందిస్తుంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో అదనపు పేజీలతో సమాచార 'సమాహారంతో నన్నయవాణి ప్రత్యేక సంచికలను ముద్రించి పాఠకులకు అందుతుంది. ప్రతి సోమవారం నన్నయవాణి పత్రిక ఉభయగోదావరి జిల్లాలే కాకుండా ఆన్లైన్ లో ప్రపంచాన్ని చుట్టేస్తుంది ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ నన్నయవాణి పత్రిక.

విశ్వవిద్యాలయ స్థాయి తొలితెలుగు వారపత్రికగా నన్నయవాణి పత్రిక అన్ని వర్గాల వారికి చేరువావుతూ అందరి మన్ననలను అందుకుంటుంది. పత్రికకు ఉండాల్సిన విలువలను పాటిస్తూ విద్యాసంస్థలు, వాటి అభివృద్ధిలో జర్నలిజం పాత్రను పోషిస్తుంది. 'దయనందికంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం సాధించిన ఐ.ఎస్.ఓ, ఎ.ఐ.సి.టి.ఇ., ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియ బుక్ ఆఫ్ రికార్డ్స్, క్రీడాభివృద్ధి నిధులు, మేనేజ్మెంట్ పెస్టివల్, ఇంజనీరింగ్స్ డే సందర్భంగా నిర్వహించే అద్విక టెక్ ఫెస్ట్, క్యాంపస్ డ్రైవ్ లు, ప్రభుత్వం నిర్వహించే జాబ్ మేళాలు వంటి అన్ని విషయాలు ప్రత్యేక కథనాలుగా, విశ్వవిద్యాలయ అభివృద్ధి చిహ్నాలుగా, విద్యాలోకానికి సమాచారంగా, విద్యార్థులకు స్ఫూర్తిగా నన్నయవాణి అందిస్తుంది. విశ్వవిద్యాలయం అంటేనే విద్యార్థులు, విద్యావేత్తలు. కాబట్టి వారి రచనలకు "విద్యార్థిలోకం" పేరుతో నన్నయవాణి పత్రికలో స్థానం కల్పిస్తుంది. విద్యార్థులలో సృజనాత్మకతను నెలకొల్పేందుకు మహిళా దినోత్సవం, అంబేద్కర్ జయంతి, స్వాతంత్ర్య దినోత్సవం, కోవిడ్ వంటి ప్రత్యేక దినోత్సవాలలో విద్యార్థులు, విద్యావేత్తలు, భాషాభిమానుల రచనలు, ఫోటోగ్రాఫ్ లు నన్నయవాణిలో ప్రచురితం అవుతాయి. అంతేకాక పేర్వల్ పార్టీలు, ఫ్రెషర్స్ డే పార్టీలు వంటి డిపార్టమేంట్ స్థాయిలో విద్యార్థులు నిర్వహించే కార్యక్రమాలు నన్నయవాణిలో ప్రత్యేకస్థానం ఉంటుంది. ఇటువంటి హ్యాపీడేస్ పేజీలు విద్యార్థులకు నన్నయవాణి అందించే మధుర జ్ఞాపకలు. విశ్వవిద్యాలయాలు విద్యార్థుల ఉన్నతని ఆకాంక్షిస్తుం టాయి. విశ్వవిద్యాలయంలో చదువుకొని దేశవిదేశాలలో స్థిరపడిన విద్యార్థుల అనుభవాలను "స్ఫూర్తి" పేరుతో నన్నయవాణి పత్రికలో ప్రచురిస్తారు. తాము ఉన్న స్థానం నుండే ఉన్నత స్థానాలకు ఎదిగి నన్నయవాణి స్ఫూర్తి ఆర్టికల్ లో స్థానం దక్కించుకున్న తమ సీనియర్స్ లాగా తాము ఎదగాలని విద్యార్థులు స్ఫూర్తిని పొందుతున్నారు.

హితేన సహితం సాహిత్యం అన్నారు మన లాక్షణికులు. సమాజ హితాన్ని కోరుకొనే సాహిత్య పదాలు పేరాలు పేరాలు అవసరం లేదు. మనస్సును కదిలించే ఒక్క మాట చాలు. అటువంటి సమాజ హితాన్ని కోరుకుంటూ నన్నయవాణి అందించే ఒక్కమాటే "మంచిమాట". నన్నయవాణిలోని మంచి మాట చాలా క్లుప్తంగా దాని భావం జీవన పరమార్థాన్ని జ్ఞప్తికి తెచ్చేటంత బరువుగా ఉంటుంది. అలాగే సమకాలీన సమాజానికి తగినట్టుగా ఆయా వారాల్లోని విశేషాలను, ప్రత్యేకతలను "సంపాదకీయం" ద్వార చక్కని వ్యాసాలు నన్నయవాణి రెండవ పేజీలో ఎడిటర్ వ్రాస్తారు. వ్యాసానికి తగిన ఫోటోతో ప్రతి వారం ఒక కొత్త అంశంతో సరళమైన భాషలో ఉండే నన్నయవాణి సంపాదకీయం అందరిని ఆకట్టుకుంటాయి. ఈ సంపాదకీయాలు పాఠకులకు ఆసక్తిగాను, ఆలోచనాత్మకంగాను , ఆచరణాత్మకంగాను ఉ ంటాయి. "పుస్తకం" పేరుతో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆయా భాషల్లోని పుస్తకాల శారంసాలను సాహిత్యవేత్తలు , విద్యావేత్తలు

పుస్తక సమీక్షగా నన్నయవాణి పత్రిక ద్వారా ప్రచురితమవుతున్నాయి. పుస్తకం యొక్క ముఖచిత్రం, చక్కని శీర్షిక, రచయిత చెప్పాలనుకుంటున్న విషయ సందేశంతో, పుస్తకసమిక్షకుని పేరుతో "పుస్తకం" వెలువడుతుంది. తెలుగుసాహిత్యం, సైకాలజీ వంటి అన్ని విభాగాల ప్రసిద్ధ పుస్తక సమిక్షలు నన్నయవాణి ద్వారా తెలుగు పాఠకులకు అందుతున్నాయి. "ప్రతిభావాణి" పేరుతో సంఘసంస్కర్తలు, సాహిత్యప్రముఖులు , శాస్త్రవేత్తలు, మహనీయులు జీవిత విశేషాలను నేటి యువతారానికి నన్నయవాణి అందిస్తుంది. ప్రతి వారం ఒక మహనీయుని పేరుతో వారి జీవిత గాధను, జనన మరణాల తేదీలను, సమాజహితంగా వారు జీవించిన తీరును, చేసిన సేవలను, త్యాగాలను ప్రతిభావాణి ద్వారా తెలుస్తుంటాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎక్కువ అనుబంధ కళాశాలలు కలిగి రాష్ట్రంలోనే అతిపెద్ద విశ్వవిద్యాలయంగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వెలసిల్లుతుంది . స్వాతంత్ర్యానికి పూర్వం నుండి ఎందరో మహనీయులు, సంఘసంస్కర్తలు అందరికీ విద్య అందుబాటులో ఉండాలని ఉభయగోదావరి జిల్లాల్లో స్థాపించిన దేవాలయాలు వంటి విద్యాలయాలు అనుబంధ కళాశాలలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి బలానిస్తున్నాయి. అటువంటి కళాశాలలను చరిత్రను వాటి ఆశయాలు, అమలు, పాలన, విజయగాధలను "మన కళాశాలలు" పేరుతో నన్నయవాణి పత్రిక ప్రచురిస్తుంది. అలాగే విశ్వవిద్యాలయ ఉపకులపతి నేరుగా విద్యార్థులకు, అధ్యాపకులకు, కళాశాలలకు, విద్యవేత్తలకు అందిచాల్సిన సందేశాలను "ఉపకులపతి ఉవాచ" శీర్షికతో "నన్నయవాణి" పత్రిక ద్వారా అందుతుంది. విదియ విశేషాలు, సాంకేతికత, విజ్ఞానం అంశాలు, సమాజహితమైన సందేశాలు "ఉపకులపతి ఉవాచ" ప్రధాన అంశాలుగా ఉంటాయి. విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ప్రముఖుల ఇంటర్వ్యూలను "ముఖాముఖీ" పేరుతో నన్నయవాణి ఎడిటర్స్ అందిస్తారు. తెలుగు, సంస్కృతి సాహిత్య అకాడమి చైర్ పర్సన్ డా.నందమూరి లక్ష్మీపార్వతి గారుతో సాహిత్య అకాడమి కృషి, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటి చైర్మన్ వై.డి.రామారావుగారితో యువత చైతన్యంలో రెడ్ క్రాస్ పాత్ర, గిరిజన యూనివర్సిటీ అభివృద్ధిపై సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య టి.వి.కట్టమణిగారితో , ఎన్.ఎస్.ఎస్ అందిస్తున్న సేవలపై స్టేట్ ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ డా.కె.రమేష్ గారితో, విద్యార్థులు ర్యాగింక్ పాల్పడవద్దని ఏఎస్పీ లతామాధురిగారితో , దేశం గర్వించదగ్గ పోలవరం పోజెక్ట్ విశేషాలపై ప్రాజెక్ట్ సిఈ సుధాకర్ బాబుగారితో ముఖాముఖీలు ప్రచురితం అవుతున్నాయి. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలోని ప్రతి సోమవారం నన్నయవాణి వారంగా మారి అందరి అరచేతిలో సమాచార సమాహారాన్ని అందిస్తుంది.

ఈ విధంగా విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రతి సోమవారం నన్నయవాణి ఒక విశేషమైన కృషి చేస్తుంది. పత్రికలు సామాజికమైన అభివృద్ధి కోసమే నిరంతరం కృషి చేస్తాయి. అటువంటి అభివృద్ధిలో ఒక నిజాయితీ, ఒక సాధన, ఒక ప్రేరణను కల్పించడమే జర్నలిజం అంతిమ లక్ష్యం. విశ్వవిద్యాలయం ద్వారా సమాజానికి అందించాల్సిన సేవలను నన్నయవాణి ద్వారా అందిస్తూ కృషి చేస్తున్నారు.

## నన్నయవాణిపై అభిప్రాయాలు

**పువ్వల ఆనంద్, పి.ఆర్.ఓ, కోఆర్డినేటర్ – మీడియా సెల్**

**తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి సమాచారం**

వార్త పత్రికకు ఉన్న అన్ని లక్షణాలతో ప్రతీ వారం విశ్వవిద్యాలయం నుండి విడుదల అవుతున్న నన్నయవాణి తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి సమాచారాన్ని అందించే గొప్ప సాధనం. ప్రతి సోమవారం నన్నయవాణి అన్ని వాట్సప్ గ్రూప్ లలో హల్ చల్ చేస్తుంది. విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల అధికారులు, యాజమాన్యాలు ఇలా అన్ని వర్గాల వారికి నిమిషాల వ్యవధిలో అన్ని గ్రూప్ లకు చేరిపోతుంది. ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా వీసీ గారికి, సంపాదకులకు అభినందనలు.

**డా.కె.సుబ్బారావు, ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్**

**అందరికీ అందుబాటులో సమాచారం**

విశ్వవిద్యాలయ సమాచారం నన్నయవాణి పత్రిక ద్వారా అందరికీ అందుబాటులోకి వస్తుంది. వారంలో జరిగిన వార్తల సమాచారంతో పాటు విద్యార్థులు, మేధావులు, కవుల భాగస్వామ్యంతో వచ్చే రచనలు చిత్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ పత్రికలో ఉండే అమూల్యమైన సమాచారమే ఆన్లైన్ లో విస్తృత ప్రచారానికి కారణం అవుతుంది.

**ఆచార్య కె.శ్రీరమేష్, ఈసీ మెంబర్, ప్రత్యేకాధికారి తాడేపల్లిగూడెం క్యాంపస్**

**ఛాలెంజ్ గా నడుస్తున్న నన్నయవాణి**

ప్రతి సోమవారం క్రమం తప్పకుండా నన్నయవాణి పత్రికను విడుదల చేయడం పెద్ద ఛాలెంజ్. చాలెంజ్ గా తిసుకుని నన్నయవాణి పత్రికను నడిపిస్తున్న వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారికి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ గారికి, డా.తలారి వాసు గారికి, పి.ఆర్.వో ఆనంద్ కు అభినందనలు. విశ్వవిద్యాలయ భావవ్యక్తీకరణకు, విశ్వవిద్యాలయ అభివృద్ధిని ప్రతిబింబించే విధంగా నన్నయవాణి ముందుకు సాగుతుంది.

**డా.ఎం.కమలకుమారి, ప్రత్యేకాధికారి కాకినాడ క్యాంపస్**

**వర్సిటీ అభివృద్ధికి సూచిక**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధికి నన్నయవాణి సూచికగా ఉంది. విశ్వవిద్యాలయంలో జరిగే అన్ని కార్యక్రమాలు నన్నయవాణిలో కవర్ అవుతున్నాయి. అందరికీ అర్థమయ్యే సరళమైన భాషలో విద్యాలోకానికి నన్నయవాణి చేరువవుతుంది. వీసీ జగన్నాథరావు గారి ప్రోత్సాహం, సంపాదకుల సహకారాలకు అభినందనలు. విశ్వవిద్యాలయ పత్రికగా ఏడాది పూర్తి చేసుకున్న నన్నయవాణి భవిష్యత్ లో మరిన్ని విజయాలను సాధించాలి.

**డా.బి.జగన్మోనరెడ్డి, ఈసీ మెంబర్**

**సంపాదకుల కృషికి అభినందనలు**

ప్రతి వారం పత్రికను విడుదల చేయడం చాలా కష్టమైన వ్యవహారం. ఎంతో సాధన చేసి విలువైన సమాచారాన్ని పత్రిక ద్వారా అందరికీ అందిస్తున్న సంపాదకుల కృషి, పట్టుదలకు అభినందనలు. మిగిలిన విశ్వవిద్యాలయాలలో లేని యూనిక్ ను మన విశ్వవిద్యాలయానికి ఉండాలని వీసీ జగన్నాథరావు గారి ఆలోచనతో రిజిస్ట్రార్ ఆచార్య అశోక్ గారి సహకారంతో డా.తలారివాసు, పి.ఆర్.వో ఆనంద్ లు చక్కని టీమ్ వర్క్ చేస్తున్నారు. నన్నయవాణి సంపాదకులకు, పాఠకులకు వార్షిక శుభాకాంక్షలు.

**డా.ఎ.మట్టారెడ్డి, డీన్ ఎగ్జామినేషన్స్**

**విద్యాలోకానికి ఉపయోగపడే సమాచారం సాధన**

విశ్వవిద్యాలయంతో సంబంధం ఉన్న దేశ విదేశాలలోని అందరికీ ఆన్లైన్ ద్వారా నన్నయవాణి పత్రిక సమాచారాన్ని అందిస్తూ అందరి మన్ననలు పొందుతుంది. ఉభయగోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల అధ్యాపకులకు, విద్యార్థులకు విశ్వవిద్యాలయ సమాచారం నన్నయవాణి ద్వారా సులభంగా అందుతుంది. నన్నయవాణి పత్రికను స్థాపించిన వీసీ జగన్నాథరావు గారికి దానిని ముందుకు తిసుకువెళ్తున్న బృందానికి కృతజ్ఞతలు

**డా.పి.విజయనిర్మల, యూజీసీ కోఆర్డినేటర్**

**విద్యార్థులకు, అధ్యాపకులకు అవకాశం**

విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులకు, అధ్యాపకులకు తమ భావాలను, రచనలను, కళాలను వ్యక్తపరచుకొనే చక్కని అవకాశం నన్నయవాణి ద్వారా అందుతుంది. ప్రతి వారం నన్నయవాణి పత్రికలో వచ్చే వార్తలు ఒక డేటాబేస్ గా ఉపయోగపడుతున్నాయి. విశ్వవిద్యాలయం నిర్వహించే అన్ని కార్యక్రమాలు నన్నయవాణిలో భద్రంగా ఉంటున్నాయని ఆ సంచికలను చూస్తే ఎప్పుడు ఏ కార్యక్రమాలు జరిగాయో సులభంగా తెలుస్తున్నాయి.

**డా.బి.కెజియారాణి, ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్**

**నన్నయ ప్రగతికి అద్దం నన్నయవాణి**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ప్రగతికి అద్దంలాగా నన్నయవాణి నిలుస్తుంది. విశ్వవిద్యాలయంలో ప్రతి వారం మంచి మంచి కార్యక్రమాలు జరుగుతున్నాయి వాటిన్నింటిని ఒకచోటకు చేర్చి చక్కని సంచికలు విడుదల చేస్తున్నారు. విశ్వవిద్యాలయ ప్రగతిని ప్రతిబింబిస్తూ నన్నయవాణి పత్రిక దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను.

**డా.ఎన్.ఉదయభాస్కర్, డీన్ స్టూడెంట్ అఫైర్స్**

**వీసీ వినూత్న ప్రయత్న ఫలితం**

వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఏ విశ్వ విద్యాలయంలో లేని విధంగా తెలుగులో తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నన్నయవాణి వార పత్రికను ప్రారంభించారు. ఈ వినూత్న ప్రయత్నానికి నన్నయవాణి పేరుతో చక్కని ఫలితాలు వస్తున్నాయి. కోవిడ్ సంక్షణంలో కూడా నన్నయవాణి ఆగకుండా సాగిపోవడం విశేషం. విశ్వవిద్యాలయ సమాచారం ప్రజలందరికీ సులభంగా అందుతుంది. వార్షికోత్సవ శుభాకాంక్షలు

**డా.కె.వి.స్వామి, నాక్ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్**

**విశ్వవిద్యాలయాలకు మార్గదర్శి నన్నయవాణి**

తెలుగు రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాలకు నన్నయవాణి పత్రిక మార్గదర్శిగా ఉంటుంది. ఆదికవి నన్నయ పేరుతో ఏర్పాడిన విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయాల స్థాయి తొలితెలుగు ఇ పత్రికగా నన్నయవాణి వారపత్రికను తీసుకురావడం చాలా గొప్ప విషయం. మహోన్నత సంకల్పంతో నన్నయవాణిని స్థాపించిన వీసీ ఆచార్య జగన్నాథరావుగారికి, సంపాదక మండలికి విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం తరుపున అభినందనలు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు అన్ని వర్గాల వారికి నన్నయవాణిలో అవకాశం కల్పిస్తూ మంచి రచనలను, సమాచారాన్ని అందిస్తున్నారు. నన్నయ విశ్వవిద్యాలయ ప్రతిబింబంగా మిగిలిన విశ్వవిద్యాలయాలకు మార్గదర్శిగా ఉన్న నన్నయవాణి కి వార్షిక శుభాకాంక్షలు

**డా. లేబారు విజయ కృష్ణారెడ్డి (ఎల్వీకె)**

**రిజిస్ట్రార్, విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం, నెల్లూరు**

**ప్రతి వర్సటీకి అవసరం**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ప్రారంభించిన నన్నయవాణి వంటి పత్రిక ప్రతి విశ్వవిద్యాలయానికి అవసరం. విశ్వవిద్యాలయ సమాచారాన్ని సమాజానికి అందించడంతో పాటు విశ్వ విద్యాలయ అభివృద్ధిలో పత్రిక పాత్ర కీలకంగా ఉంటుంది. ప్రతివారం పత్రికను ప్రచురించడం చాలా కష్టతరమైన దానిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న సంపాదక మండలికి అభినందనలు. నన్నయవాణి వార్షికోత్సవం సందర్భంగా విశ్వవిద్యాలయ సిబ్బందికి, విద్యార్థులకు, నన్నయవాణి పాఠకలోకానికి శుభాకాంక్షలు.

**ఆచార్య జి.యస్.గేబ్రియల్ విశ్రాంతాచార్యులు**

**భాషాశాస్త్రశాఖ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాద్**

**నన్నయవాణి చిరస్థాయిగా నడవాలి**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉన్నంతకాలం నన్నయవాణి పత్రిక చిరస్థాయిగా నడవాలని ఆకాంక్షిస్తున్నాను. విశ్వ విద్యాలయ సమాచారాన్ని సమగ్రంగా ప్రతి వారం అప్ డేట్ గా అందిస్తున్న నన్నయవాణి పత్రిక భవిష్యత్ లో మరింత అభివృద్ధిని సాధించాలని ఆశిస్తున్నాం. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గారు నూతన విధానాలతో విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు. కోవిడ్ సమయంలో రాష్ట్రంలోని ఏ విశ్వవిద్యాలయం చేయలేనన్ని వెబినార్లు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నిర్వహించడం 'చాలా గొప్ప విషయం. వెబినార్లు నిర్వహణ, నన్నయవాణి పత్రిక స్థాపన వంటి వినూత్న విధానాలతో ప్రగతి పథంలో విశ్వవిద్యాలయాన్ని నడిస్తున్న వీసీ గారికి అభినందనలు. నన్నయవాణి పాఠకులకు,

అభిమానులకు, విద్యావేత్తలకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

**జక్కంపూడి విజయలక్ష్మి**

**అసోసియేషన్ గౌరవ అధ్యాకురాలు**

**విశ్వవిద్యాలయ మానసపుత్రిక నన్నయవాణి**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మానసపుత్రికగా నన్నయవాణి వారపత్రిక ప్రజాదరణ పొందుతుంది. అందరికీ అర్ధమయ్యే చక్కని పత్రిక భాషలో ప్రతి సోమవారం ఆన్ లైన్ మాధ్యమాల ద్వారా, ప్రత్యేక సంచికల ద్వారా విశ్వవిద్యాలయ సమాచారాన్ని, విద్య విజ్ఞాన సమాచారాలను అందిస్తుంది. విశ్వవిద్యాలయ స్థాయిలో తెలుగు భాషలో వార పత్రికను ప్రారంభించిన వీసీ జగన్నాథరావు గారికి అభినందనలు. పత్రికను నడపడం అంటే చాలా కష్టమైన పని దానిని సమర్థవంతంగా నిర్వహిస్తున్న సంపాధక మండలికి శు భాకాంక్షలు.

**డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి**

**తెలుగు, సంస్కృత అకాడమి చైర్ పర్సన్**

**ఆసక్తికరమైన అంశాలతో నన్నయవాణి**

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ సమాచారంతో పాటు సమాజానికి ఉపయోగపడే విలువైన సందేశాలు, రచనలు, సంపాదకీయాలు, మంచి మాటలు, పుస్తకపరిచయాలు, ప్రముఖుల ఇంటర్వ్యూలు వంటి అన్ని భాష, సాహిత్య అంశాలతో వెలువడుతున్న పత్రిక నన్నయవాణి. యాంటీ ర్యాగింగ్, దిశ చట్టం వంటి అంశాలపై వీసీ గారు ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ చక్కని కార్యక్రమాలు విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్నారు. దానికి తగినట్టుగా నన్నయవాణిలో చక్కని ఆర్టికల్స్ ప్రచురితం అవుతున్నాయి. నన్నయవాణి వార్షికోత్సవం సందర్భంగా సంపాదకులకు, పాఠకులకు శుభాకాంక్షలు కె. లతా మాధురి అడిషనల్ సూపర్నటెండెంట్ ఆఫ్ పోలీస్ నన్నయవాణి వార్షికోత్సవ శుభాకాంక్షలు విశ్వవిద్యాలయాల స్థాయిలో తొలితెలుగు వారపత్రికగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ద్వారా వెలువడుతున్న నన్నయవాణి పాఠకు లకు వార్షికోత్సవ శుభాకాంక్షలు. జర్నలిజం విలువలు పాటిస్తూ విశ్వవిద్యాలయ సమాచారాన్ని అందరికీ తెలియజేయడంలో నన్నయవాణి వారపత్రిక కీలక పాత్రను పోషిస్తుంది. ప్రతి సోమవారం ఆన్లైన్ మాధ్యమాల ద్వారా విశ్వవిద్యాలయాలకు, కళాశాలలకు, విద్యార్థులకు, అధ్యాపకులకు అందరికీ సులభంగా చేరుతుంది. వార్షికోత్సవం సందర్భంగా నన్నయ వాణి సంపాదకులకు అభినందనలు.

**ఆచార్య కడియాల సుదీర్ కుమార్**

**మాస్ కమ్యూనికేషన్ ఆఫ్ జర్నలిజం,**

**తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాద్**



# ఉపకులపతిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సాధించిన విజయాలు - చిత్రమాలిక

1. ఇంక్యుబేషన్ సెంటర్లను ప్రోత్సహించడం : పారిశ్రామిక సంస్థల సహకారంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు.
2. పూర్తి స్థాయి ఐ.ఎస్.ఓ 9001 - 2015 గుర్తింపు సాధన.
3. రాజరాజనరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది ఉత్సవాలకు సన్నాహాలు.
4. రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.10 కోట్లు పెండింగ్ నిధులు విడుదల.
5. వేసవి సేలవులలో వసతి గృహాల మెయింటినెన్స్ పనులు నిర్వహణ.
6. పరిశోధనలకు ప్రాధన్యం : 80 మంది పైగా పరిశోధకులకు ప్రీ పిహెచ్.డి పరీక్షల నిర్వహణ.
7. తొలిసారిగా నన్నయ అంతర్జాతీయ నృత్య దినోత్సవం
8. క్రీడాకారులకు ప్రోత్సాహం : ఉమెన్ క్రికెట్ సౌత్ జోన్ లో నన్నయకు మూడో స్థానం, తెలుగు రాష్ట్రాలలో మొదటి స్థానం. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ వెయిట్ లిఫ్టింగ్ లో రెండు కాంస్యాలు.
9. జాతీయ సంస్కృతి మహోత్సవం : జాతీయ స్థాయిలో ప్రశంసలు.
10. నన్నయ భారతి ప్రారంభం : దాతలు సమర్పించిన 11 వేల గ్రంథాల భాండాగారం.
11. నన్నయ అధ్యయన కేంద్రం ఏర్పాటు : గోదావరి జిల్లాల విజ్ఞాన అధ్యాయన కేంద్రం.
12. స్టూడెంట్ క్లబ్స్ : వాల్ జర్నల్ నిర్వహణ, విద్యార్థులలో విజ్ఞాన, సృజనాత్మక ఆలోచనల వేధిక.
13. అభివృద్ధి పనులు : రాజమహేంద్రవరం ప్రాగణంలో సివిల్ మెకానికల్ భవనాన్ని నిర్మించారు, కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్‌లో హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. తాడేపల్లిగూడెంలో ఫార్మాసి కళాశాల భవనం, హాస్టల్ భవనాలు ప్రారంభ దశలో ఉన్నాయి.
14. కోవిడ్ సంక్షోభంలో సమర్ధవంతమైన పాలన : పరీక్షల నిర్వహణ, ఆన్లైన్ క్లాసులు, శానిటేజేషన్
15. 100 వెబినార్స్ : కోవిడ్ కాలంలో వర్సిటీలోని అన్ని విభాగాలు 100 పైగా వెబినార్స్ నిర్వహించాయి.
16. ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ : తక్కువ కాలంలో ఎక్కువ వెబినార్స్ నిర్వహణ.
17. ఎ.ఐ.సి.టి.ఇ : ఇంజనీరింగ్, ఎం.బి.ఏ కోర్సులకు ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు సాధన.
18. క్రీడాభివృద్ధి : తొలిసారిగా నన్నయకు కేంద్రప్రభుత్వ నిధులు, క్రీడాభివృద్ధికి రూ. 8 కోట్లు పైగా నిధుల కేటాయింపు.
19. సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలు : కోవిడ్ లో 24/7 ఆన్లైన్ కౌన్సిలింగ్ సేవలు, ప్రస్తుతం పూర్తి స్థాయి సెంటర్.

20. జె.సోర్ట్, జె.గేట్ : అపరమిత ఆన్లైన్ విద్యాసంపదను కొనుగోలు చేసి విద్యనందిస్తూ, పరిశోధనకు సహకారం.

21. నన్నయవాణి : విశ్వవిద్యాలయాల స్థాయిలో తొలి తెలుగు వార పత్రిక నన్నయవాణి స్థాపన.

22. వినిమయ : లెక్చర్ క్లబ్, ఒకరి నుండి మరోకరికి పరిశోధనలు, విజ్ఞాన భావ ప్రసార పరు

23. నన్నయ విజ్ఞాన భారతి : జాతియ స్థాయి ప్రమాణాలతో సైన్స్ జర్నల్ నన్నయ విజ్ఞాన భారతి.

24. వినూత్న : స్పృహ – సైకాలజీ అలుమ్ని సహకారంతో ఓపెన్ ఎయిర్ క్లాస్ రూమ్ ఏర్పాటు.

25. ఇంకుడు గుంటలు : భూగర్భ జలాల పెంపుకు నన్నయ ప్రాంగణంలో 40 ఇంకుడు గుంటలు త్రవ్వించారు.

26. ప్రకృతి ఒడి నన్నయ: విస్తరమైన మొక్కలు నాటడం, వర్సిటీనికి సుందరవనంగా తిర్చిదిద్దడం.

27. దాతల ఆహ్వానం: దాతల సహకారంతో ఆర్.ఓ వాటర్ ఫ్లాంట్స్, సిమెంట్ బల్లలు మొదలైనవి.

28. త్వరలో నాక్ పీర్ టీమ్ రాక : నాక్ ఎస్.ఎస్.ఆర్ సమర్పించాం.

29. ఇంటర్నేషనల్ స్టూడెంట్ పోర్టల్ : అంతర్జాతీయ విద్యార్థులకు విశ్వవిద్యాలయంలో ప్రవేశాలు.

30. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు – ఉపకులపతి, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (ఫోటో).












SPARK - The Wall Journal of Mechanical Engineering,
EDITORIAL BOARD
ARTICLE BY FACULTY / STUDENTS
TRENDS & TECHN




Electrofity - The Wall Journal, Dept of ECE, UCE,
EDITORIAL BOARD
TRENDS & TECHNOLO






ADIKAVI NANNAYA UNIVERSITY
MSN CAMPUS - KAKINADA
Inauguration of
MEN'S HOSTEL BUILDING
on 14th February 2022
By
Sri KURASALA KANNABABU
and
Smt. VANGA GEETHA VISWANATH
Presided by
Prof. MOKKA JAGANNADHA RAO
Hon'ble Vice-Chancellor
In the Presence of
Prof. T. ASHOK
Registrar
Prof. S. TEKI
Officer on Special Duty
Sri BEZAWADA V V SATYANARAYANA
Executive Council Members


SPARK - The Wall Journal of Mechanical Engineering, UCE
EDITORIAL BOARD
ARTICLE BY FACULTY / STUDENTS
TRENDS & TECHNOLOGY


కేంద్ర పరిపాలన భవనము
CENTRAL ADMINISTRATIVE BUILDING

# అభివృద్ధి పథంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం



వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు గోదావరి జిల్లాల విద్యాభివృద్ధికి పావన గౌతమీ తీరంలో వెలసింది ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం. ఈ సంస్థ ప్రజల అభీష్టం! నాయకులు సాధన! మహనీయుల శ్వాస!!




స్నాతకోత్తర విద్యతో ప్రతి ఏటా కొత్త కోర్సులను ఏర్పాటు చేస్తూ, గోదావరి జిల్లాల కళాశాలలకు విద్యాపరమైన మార్గదర్శకాలను అందిస్తూ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నంలో నన్నయ విశ్వవిద్యాలయం క్షణక్షణాభివృద్ధి చెందుతోంది.

విశేషమైన విద్యా ప్రణాళికలతో, విద్యార్థులకు మేలు చేకూర్చే నిరంతరమైన ఆలోచనలతో, బహుముఖ ప్రజ్ఞతో ప్రస్తుత విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు విశ్వవిద్యాలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారు. బాధ్యతలను తీసుకున్న అనతికాలంలోనే విశ్వవిద్యాలయానికి ISO, AICTE గుర్తింపును సాధించారు. ఇండోర్ హాల్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలకు ఖేలో ఇండియా ప్రాజెక్ట్ (క్రీడాబివృద్ధి సంస్థ SAI) నుండి 8.30 కోట్ల నిధుల సాధన, త్వరలోనే NAAC గ్రేడింగ్ తిసుకుని వచ్చే పనిలో విశ్వవిద్యాలయ ఆచార్యులతో, సిబ్బందితో నిమగ్నమై ఉన్నారు. గోదావరి జిల్లాల విద్యార్థులకు మరిన్ని కొత్త కోర్సులను విద్యా వసతుల్ని అందించే ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. కొత్త కోర్సులు, వసతులు, సౌకర్యాలు వంటి వాటికి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ ప్రతిపాదనను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తున్నారు. రెండు జిల్లాలను సస్యశ్యామలం చేసే గోదావరి ప్రవాహంలా ప్రతిష్టాత్మకంగా విశ్వవిద్యాలయం ముందుకు సాగుతోంది.


సమాజంలో స్తబ్దత ఆవరించిన కోవిడ్ సమయంలో విద్యాపరమైన చైతన్య భూమికను విశ్వవిద్యాలయం పోషించింది. అధ్యాపకులకు శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థులకు వారివారి విషయాలపై అవగాహన పరిజ్ఞానానికి ఆయా విభాగాల ఆచార్యులు వెబినార్స్ నిర్వహించారు. సుమారుగా 100 కు పైగా వెబినార్లు, అధ్యాపక శిక్షణ 'కార్యక్రమాలు, వర్క్ షాప్స్ కోవిడ్ సమయములో నిర్వహించి అధ్యాపకులు, విద్యార్థులకు విద్యా సేవలందించిన ఘనత రాష్ట్రంలో నన్నయ విశ్వవిద్యాలయానికే దక్కుతుంది.

విశ్వవిద్యాలయం కోవిడ్ నిబంధనలు పాటిస్తూ ఆన్లైన్లో పాఠ్యాంశాల బోధన, పరీక్షల నిర్వహణ పూర్తి చేసింది. ఉన్నత విద్యా మండలి, ప్రభుత్వ అధికారులు, సీనియర్ ప్రొఫెసర్ల సలహాలు, సూచనలు తిసుకుంటూ నిరంతరం విద్యార్థులకు మేలు చేసే ప్రయత్నంలో ఉంది. విద్యా సంవత్సరంలో నష్టపోయిన కాలాన్ని సద్వినియోగం చేసింది. ప్రస్తుతం విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తూ సిలబస్ పూర్తి చేసే పనిలో ఆచార్యులు నిమగ్నమయ్యారు. ది. 10 జనవరి 2019న బాధ్యతలు స్వీకరించిన వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పాలనలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంతో అభివృద్ధిని సాధించింది. వీసీ జగన్నాథరావు

నాయకత్వంలో సాధించిన కొన్ని అంశాలను ప్రస్తావిస్తున్నాం.

**100 వెబినార్స్ :**

కోవిడ్ సమయంలో విజ్ఞానాన్ని వికసింపచేయడానికి వందకు పైగా వెబినార్స్ గి నిర్వహించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో నన్నయ విశ్వవిద్యాలయం ప్రథమ స్థానంలో నిలచింది.




జాతియ అంతర్జాతీయ ఆన్లైన్ సదస్సుల ద్వారా ఎందరో ప్రముఖులు అమూల్యమైన సందేశాల్ని అందించారు.

**ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు**



నన్నయ యూనివర్సిటీలో ఇంజనీరింగ్, మేనేజ్మెంట్ కోర్సులు ఏర్పాటు చేసిన నాటి నుండి ఎదురు చూస్తున్న ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ గుర్తింపును సాధించాం.

**ఐ.ఎస్.ఓ సర్టిఫికేషన్**



ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ గుర్తింపును సాధించాం. విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు సాధన కోసం చేస్తున్న ప్రయత్నాల్లో బాగంగా ISO సర్టిఫికేషన్ చాలా ప్రధానమైనది. విశ్వవిద్యాలయ నాణ్యతా ప్రమాణాలు ఐ.ఎస్.ఓ. సర్టిఫికేషన్ ద్వారా తెలుస్తోంది.

**నన్నయవాణి**




విశ్వవిద్యాలయాల చరిత్రలో ఇప్పటివరకు ఏ విశ్వవిద్యాల యంలో లేనివిధంగా తొలిసారిగా 5 త్య" కం. తెలుగులో విశ్వవిద్యాలయ వారపత్రిక నన్నయవాణిని ప్రారంభించాం. విశ్వవిద్యాలయ సమాచారంతో పాటు విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, కవులు, రచయితల రచనలను ఇందులో ప్రచురిస్తున్నాం. నన్నయవాణి పత్రిక ప్రతి సోమవారం ఆన్లైన్లో విడుదలవుతూ ఇప్పటికీ దిగ్విజయంగా 50 సంచికలతో ఒక ఏడాదిని పూర్తి చేసుకుంది.

## క్రీడాభివృద్ధికి 8.30 కోట్లు



ఖేలో ఇండియా ప్రాజెక్ట్ (క్రీడాభివృద్ధి సంస్థ SAI) నుండి విశ్వవిద్యాలయ క్రీడాభివృద్ధికి 8.30 కోట్లు కేటాయించారు. ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి క్రీడా నిర్మాణాలు ఈ నిధులతో చేపడతాం. విశ్వవిద్యాలయానికి కేంద్రం నుండి తొలిసారిగా నిధులు రావడం హర్షణీయం.

## ప్రాజెక్టు ప్రపోజల్

విశ్వవిద్యాలయంలోని రెగ్యులర్ అధ్యాపకులచే ప్రత్యేక ప్రాజెక్టులకు ప్రపోజల్స్ పంపించే విధంగా మార్గనిర్దేశం చేసాం. ప్రాజెక్టు ప్రతిపాదనలు ఎంపికైతే విశ్వవిద్యాలయానికి నిధులు వచ్చి మరింత అభివృద్ధి చెందుతుంది.

## బ్లడ్ డోనార్ హబ్



యూనివర్సిటీ N.S.S. విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులచే బ్లడ్ డోనర్ హబ్ ను ఏర్పాటు చేశాం. అత్యవసర పరిస్థితులలో ప్రాణాధారమైన రక్తం అందించాలనే గొప్ప సంకల్పంతో ఏర్పాటు చేసిన బ్లడ్ డోనార్ హబ్ మంచి స్పందన వస్తుంది.

## 24 గంటల సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలు



డిపార్మెంట్ ఆఫ్ సైకాలజీ స్పృహ అలుమ్ని అసోసియేషన్ సభ్యులచే 24 గంటల ఆన్‌లైన్ సైకలాజికల్ కౌన్సిలింగ్ సేవలను అందిస్తున్నాం. కోవిడ్ పరిస్థితుల్లో ప్రజల్లో ఏర్పడిన గందరగోళాలు, భయాందోళనలు పోగొట్టడంలో సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలు ప్రధాన పాత్రను పోషించాయి. త్వరలో విశ్వవిద్యాలయంలో ఫుల్ టైం సైకలాజికల్ కౌన్సెలింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొస్తాం.

## ఎన్.ఎస్.ఎస్ సేవలు బలోపేతం



ఉభయ గోదావరి జిల్లాల్లో 290 ప్లేసెస్ యూనిట్లతో ఎన్. ఎస్. ఎస్. యూనిట్లతో రాష్ట్రంలోని అతి పెద్ద ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానిది. జాతీయ సేవా పథకం బలోపేతం చేస్తూ సమాజ హితమైన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. కోవిడ్ సమయంలో రక్తదాన

శిబిరాలు, నిత్యావసర వస్తువుల పంపిణీ, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు నిర్వహించాం. దేశ రాజధానిలో జరిగే రిపబ్లిక్ డే పెరేడ్ కు నన్నయ విశ్వవిద్యాలయం ప్రతినిధిగా విద్యార్థులను పంపిస్తున్నాం.

### విద్యార్థులకు వసతుల కల్పన



విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన వసతులను కల్పిస్తూ వారిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు ప్రయత్నిస్తున్నాం. స్టడీ రూములను ఏర్పాటు చేయడం, హాస్టల్ వసతులను మెరుగుపరచడం, ఫ్రీ వైఫై సదుపాయం మరియు స్టూడెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం.

### కంప్లైంట్ మేనేజ్‌మెంట్ సిస్టం

విశ్వవిద్యాలయానికి సంబంధించిన విద్యార్థులు, అధ్యాపకులు, ఎవరైనా ఏవైనా సమస్యలు ఎదుర్కొంటుంటే వాటిని పరిష్కరించేందుకు కంప్లైంట్ మేనేజ్మెంట్ సిస్టం ఏర్పాటు చేసాం.

### క్వారంటైన్ సెంటర్ సేవలు



కోవిడ్ మహమ్మారి విజృంభిస్తూ లాక్‌డౌన్ విధించిన సమయంలో విశ్వవిద్యాలయ వసతి గృహాలను క్వారంటైన్ సెంటర్లుగా మార్చి ఆశ్రయం కల్పించాం. వర్సిటీతో పాటు, ఆయా సంస్థలచే భోజన ఏర్పాట్లను చేయిస్తూ సేవలందించాం.

### అంబేద్కర్ వారోత్సవాలు




ప్రభుత్వ సూచనల మేరకు విశ్వవిద్యాలయంలో అంబేద్కర్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాం. రాజ్యాంగం హక్కులు బాధ్యతలు అంబేద్కర్ జీవితం వంటి అనేక అంశాలు వివిధ రూపాలలో చర్చించి విద్యార్థులను చైతన్య పరిచాం. అంబేద్కర్ జీవిత విశేషాలతో 1000 కాపీల నన్నయవాణిని ప్రచురించి అందరికీ అందించాం.

### లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్




ఉభయగోదావరి జిల్లాలతో పాటు ఇతర ప్రాంతాల్లోని లక్షలాది మంది డిగ్రీ, పీజీ విద్యార్థులకు అవసరమైన పాఠ్యాంశాలను ఆన్‌లైన్ ద్వారా అందించేందుకు. లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రారంభించాం. విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలలో అధ్యాపకులందరూ బోధించిన

పాఠ్యాంశాల ఆన్‌లైన్ లింకులు ఈ లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టంలో అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు ఎప్పుడు ఎవరికి ఏ పాఠ్యాంశాలు అవసరమో వాటిని వీక్షించేందుకు వేలాది పాఠ్య బోధనలు అందుబాటులో ఉందాం.

**డయిల్ అప్ నన్నయ**



విద్యాపరమైన సందేహాలను నివృత్తి చేసేందుకు డయిల్ అప్ నన్నయ 18008911801 సేవలను ప్రారంభించాం. ప్రతి శనివారం మరియు ప్రతి నెల మూడవ గురువారం ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు విశ్వవిద్యాలయ విద్య, పరిశోధన, పరీక్షలు వంటి సమాచారం తెలుసుకోవడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఈ సేవలను వినియోగించుకుంటున్నారు.

**ప్రకృతి ఒడిగా నన్నయ**



ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం-రాజమహేంద్రవరం క్యాపస్‌ను ప్రకృతిబడిగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. క్యాంపస్ ప్రధాన రహదారికి ఇరువైపులా అందమైన ఆహ్లాద కరమైన మొక్కలను ఏర్పాటు చేసాం. గ్రీనరీ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసి అటవీ శాఖ అధికారులతో కడియం నర్సరీ యాజమాన్యంతో భాగస్వామ్యమై విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మొక్కలు నాటుతున్నాం. క్యాంపస్లోని ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను పెంచుతున్నాం.

**అతిథులకు ఆదికవి ఆతిథ్యం**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన దిశా యాప్ ఆవిష్కరణకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం వేదికయింది. దీనికి ముఖ్యఅతిథిగా గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. మహిళా సదస్సులకు మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ హాజరయ్యారు. భాషా సదస్సుకు తెలుగు సంస్కృత భాషా అకాడమీ చైర్ పర్సన్ డా.నందమూరి లక్ష్మీపార్వతి హాజరయ్యారు. జానపద సదస్సుకు వంగపండు ప్రసాదరావు హాజరయ్యారు. ఈ విధంగా జాతీయ అంతర్జాతీయ సదస్సులకు ప్రముఖులు ఉన్నతాధికారులు హాజరవుతున్నారు.

**జీరో పర్సెంట్ ర్యాంగింగ్**



జీరో పర్సెంట్ ర్యాంగింగ్‌తో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం గుర్తింపును పొందింది. యాంటీ ర్యాగింగ్, మద్యపానం మరియు మాదకద్రవ్య దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు అధికారులు పర్యావేక్షిస్తుంటారు.



### బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ప్రతిపాదన

ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాయం అవగాహన ఒప్పందంతో కాకినాడ క్యాంపస్‌లో బయోడైవర్సిటీ పార్క్ మరియు మ్యూజియంలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాం. కాకినాడ పట్టణానికి బయోడైవర్సిటీ పార్క్ అండ్ మ్యూజియం ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తుందని ఆశిస్తున్నాం.



### దాతల భాగస్వామ్యం

గోదావరి జిల్లాలోని సహృదయులైన దాతలను విశ్వవిద్యాలయ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నాం. రోటరీ క్లబ్ రాజమండ్రి రివర్ సిటీ వారి సహకారంతో విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేశాం. ఆదిత్య శేషారెడ్డి గారి సహకారంతో హాస్టల్ లో ఆర్.ఓ. ప్లాంట్ ను ఏర్పాటు చేశాం. మరికొందరు దాతలను విశ్వవిద్యాలయ అభివృద్ధికి భాగస్వామ్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం.

### వినిమయ లెక్చర్ క్లబ్



విశ్వవిద్యాలయంలోని ఆచార్యులు తాము చేసిన పరిశోధనలకు సంబంధించిన కీలక అంశాలను వినిమయ లెక్చర్ క్లబ్ ద్వారా అందరికీ తెలియజేస్తారు. దీనిద్వారా విజ్ఞానం మరింత వికసించడానికి దోహదపడుతుంది.

### వినియోగ్ లెక్చర్ క్లబ్

ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి. వంటి వాటిలో ఆచార్యులు, మేధావులు, శాస్త్రవేత్తలచే అమూల్యమైన ఆన్లైన్ లెక్చర్స్ ను విశ్వవిద్యాలయ క్యాంపస్ విద్యార్థులకు అందించే కార్యక్రమం వినియోగ్ లెక్చర్ క్లబ్. విద్యార్థులు విజ్ఞానాన్ని వినియోగించుకోవడమే వినియోగ్ లెక్చర్ క్లబ్ ఉద్దేశం.

### యూజీసీ డిప్లమో కోర్సులు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తొలిసారిగా యుజిసి డిప్లమో కోర్సులను ప్రారంభించాం. ఆర్ట్స్, సైన్సెస్ మరియు ఇంజనీరింగ్‌లో UGC NSQF PG డిప్లొమా కోర్సులు అందిస్తున్నాం.

### ఆన్లైన్ క్లాసుల నిర్వహణ



కోవిడ్ సమయంలో సమర్థవంతంగా ఆన్‌లైన్ క్లాసులను నిర్వహించి విద్యార్థులకు పాఠ్యాంశాలను పూర్తి చేసాం. ఉభయ గోదావరి జిల్లాల్లో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు కచ్చితంగా ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని ఆదేశాలు జారీచేసి ఆన్లైన్ తరగతులు నిర్వహించాం. తద్వారా కోవిడ్ సమయంలో విద్యార్థులకు విద్యతో పాటు ప్రైవేటు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఉద్యోగ భరోసా, ఉపాధి కలిగింది.

### క్లస్టర్ వర్సిటీల అభివృద్ధి

ఉభయ గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, జెఎన్టియు కాకినాడ, డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం తాడేపల్లిగూడెం మూడు కలిసి క్లస్టర్ యూనివర్సిటీలుగా సహకార అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

### ఆంగ్లోసోఫీ క్లబ్

విశ్వవిద్యాలయంలోని విద్యార్థులకు లాంగ్వేజ్ స్కిల్స్ కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసేందుకు ఆంగ్లోసోఫీ క్లబ్ ను ఏర్పాటు చేశాం. ఆంగ్లభాషపై పట్టు సాధించే విధంగా విద్యార్థులను తయారు చేయడమే ఈ క్లబ్ ముఖ్య ఉద్దేశం.

### విద్య - ఉద్యోగ అవకాశాలు

ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు, జాబ్ మేళాలు మరియు క్యాంపస్ డ్రైవ్‌లు క్యాంపస్‌లో క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నాం. సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన ప్లేస్మెంట్ డ్రైవ్‌లతో పాటు వికాస



వంటి సంస్థలతో అన్ని వర్గాల వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. త్వరలో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తాం.

### జెగేట్, జెస్టోర్ సేవలు



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ ద్వారా జెగేట్ మరియు జెస్టోర్ సౌకర్యాలను కొనుగోలు చేసి ప్రారంభించాం. ఈ సౌకర్యాలు అధ్యాపకులు మరియు పరిశోధనా పండితులకు ఎంతో ఉపయోగపడుతుంది వారి పరిశోధన ప్రచురణలకు అవసరమైన విజ్ఞానాన్ని అందుకోవచ్చు.

### ఎస్.టి.పి.ఐ. తో ఎంఓయూ

విశ్వవిద్యాలయ ప్రాంగణంలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం ఇంక్యుబేషన్ సెంటర్‌ను అభివృద్ధి చేయడానికి STPI (Software Technology Parks of India)తో అవగాహన ఒప్పందంతో ముందుకు సాగుతున్నాం.

### సాంకేతిక సౌకర్యాల కల్పన



విశ్వవిద్యాలయంలోని వివిధ పరిపాలనా, విద్యా విభాగాలకు కంప్యూటర్లు మరియు ఐటి మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసి అధునికరించాం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచించిన ఇ-ఆఫీస్ విధానాన్ని అమలు పరుస్తున్నాం.

### వాల్ జర్నల్స్

విద్యార్థులలో సృజనాత్మక ఆలోచనను పెంపొందించడానికి డిపార్ట్‌మెంటల్ వాల్ జర్నల్స్ ప్రారంభించడం మరియు వారి డిపార్ట్‌మెంట్ డొమైన్‌లోని ట్రెండ్‌లపై సమాచారం అందిస్తాం.

### స్టూడెంట్ సపోర్ట్ యాప్

స్టూడెంట్ సపోర్ట్ సర్వీసెస్ కోసం ఇన్-హౌస్ యాప్ అభివృద్ధి చేసి ప్రారంభించాం. విశ్వవిద్యాలయానికి విద్యార్థులకు మధ్య సమాచార వ్యవస్థగా ఇది పనిచేస్తుంది.

### కోవిడ్ కార్యక్రమాలు




జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కోవిడ్‌కు ముందు అవగాహన కార్యక్రమం నిర్వహించాం. కోవిడ్ సమయంలో ప్రాంతీయ అధికారులతో కలిసి వ్యాక్సినేషన్ డ్రైవ్‌లు ఉద్యోగుల కోసం నిర్వహించబడుతున్నాయి.

### కోవిడ్ లో పరీక్షల నిర్వహణ

కోవిడ్ సమయంలో లక్షకు పైగా డిగ్రీ, పీజీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం పెద్ద చాలెంజ్ గా మారింది. అయినప్పటికీ ప్రభుత్వ సూచనల మేరకు కట్టుదిట్టమైన కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాం. సకాలంలో పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్నాం.

### అంతర్జాతీయ విద్యార్థుల సెల్

అంతర్జాతీయ విద్యార్థులు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లో పీజీ ప్రవేశాలు, అనుబంధ కళాశాలలో డిగ్రీ ప్రవేశాలు పొందేందుకు విదేశీ విద్యార్థులకు సహాయార్థం అంతర్జాతీయ విద్యార్థుల సెల్ ఏర్పాటు చేసాం.

### నాక్ సాధన



విశ్వవిద్యాలయానికి నాక్ (NAAC) గుర్తింపు ఎంతో అవసరం. దానిని సాధించడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. నాక్ గుర్తింపు వస్తే నిధులు సమృద్ధిగా వస్తాయి. విశ్వ విద్యాలయం మరింత అభివృద్ధి పథంలో పరుగులు తీస్తుంది. ఈ ఏడాది నాక్ గుర్తింపును సాధిస్తాం.

**గోదావరి జిల్లాల అభివృద్ధిలో భాగంగా విశ్వవిద్యాలయ పరిపాలన, ప్రగతి భాగస్వామ్యమై సహాయ సహకారాలు అందిస్తున్న మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు**

# ఘనంగా నన్నయ స్నాతకోత్సవం

## హాజరైన గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ 11 మరియు 12 స్నాతకోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ కన్వేన్షన్ సెంటర్ సమీపంలో గౌరవ వందనాన్ని స్వీకరించారు. కన్వెన్షన్ సెంటర్ వద్ద ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు, ఆర్.జి.కె.యు.టి చాన్సలర్ ఆచార్య కె .సి.రెడ్డి మరియు విశ్వవిద్యాలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం అక్కడే మొక్కను నాటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. స్నాతకోత్సవ రోవ్ ను ధరించి స్నాతకోత్సవ మందిరానికి చేరుకున్నారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ ప్రగతి నివేదికను సమర్పించారు. విశ్వవిద్యాలయం 435 అనుబంధ కళాశాలతో రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో విస్తరించి దాదాపు లక్షకు పైగా విద్యార్థులను కలిగి ఉందన్నారు. ప్రతీ మూడు సంవత్సరాలకు ఒక సారి పాఠ్యాంశాలను విశ్వవిద్యాలయం సమీక్షిస్తుందని తెలిపారు. విద్యతో పాటు క్రీడాలలోను ఎన్ ఎస్.ఎస్ కార్యక్రమాలోనూ విశ్వవిద్యాలయం మంచి ప్రగతిని సాధిస్తుందని వివరించారు. రానున్న కాలంలో మరింత నాణ్యమైన విద్యను అందించడంతో పాటు పరిశోధనపై మరింత దృష్టి సారిస్తాన్నారు. అత్యవసరంగా విశ్వవిద్యాలయంలో పరిశోధన సదుపాయాలను, మౌళిక సదుపాయలను మెరుగుపరచవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆర్.జి.కె.యు.టి చాన్సలర్ ఆచార్య కె.సి.రెడ్డి కి నన్నయ విశ్వవిద్యాలయం తరుపున గౌరవ డాక్టరేటును గవర్నర్ ప్రదానం చేసారు. అలాగే 8 మందికి స్వర్ణ పతకాలు, 6కి పిహెచ్.డి లు 567 మందికి పట్టాలను ప్రదానం చేసారు. పట్టబద్రుల వినూత్న ఆలోచన దేశానికి ఎంతో అవసరమని దేశానికి పర్యావరణానికి అది మరింత మేలు చేస్తుందని గవర్నర్ బిశ్వభూషన్ హరిచందన్ అన్నారు.









# జానపద సాహిత్యం దిగజారిపోకూడదు

## ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు

ప్రపంచీకరణ నేపథ్యంలో నేటి జానపద సాహిత్యం దిగజారిపోతుందని, సాహిత్యం ప్రజలను నిత్యచైతన్యులను చేయాలని ప్రజాగాయకుడు వంగపండు ప్రసాదరావు అన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల జానపదవిజ్ఞాన జాతీయ సదస్సును సోమవారం ప్రారంభించారు. . "జానపద విజ్ఞానం ప్రపంచీకరణ ప్రభావం" అనే అంశంపై దక్షణ భారతీయ జానపద విజ్ఞాన పరిషత్-కేరళ, తెలుగు జానపద విజ్ఞాన పరిషత్- ఆంధ్రప్రదేశ్ సంయుక్త సహకారంతో నిర్వహించారు.





# నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి "మొక్క"వోని దీక్ష




ఒక చిన్న మొక్కను సంరక్షించి అది మహా వృక్షంలా పెరిగేందుకు దోహదపడడం చిన్న మాటేం కాదు. దానికి పాదులు తీసి సమయానికి నీరు, తగిన ఎరువులు అందించాలి. వాతావరణ ప్రభావం దానిపై పడి అది దెబ్బతినకుండా తగు ఏర్పాట్లు చేయాలి. దానిని కంటికి రెప్పలా కాపాడుకున్నప్పుడే అది సాధ్యమవుతుంది. అలాంటిది ఆ మొక్క విశ్వవిద్యాలయం అయితే.. ప్రతికూల పరిస్థితుల నుంచి దానిని కాపాడి పురోభివృద్ధి పథంలో పయనింపజేయాలంటే మొక్కవోని ధైర్య సాహసాలు, సమయజ్ఞత కావాలి. అవి పుష్కలంగా ఉండబట్టే ఉపకులపతి ఆచార్య మొక్కా



జగన్నాథరావు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం (అక్నూ) అభివృద్ధిని పరుగులు పెట్టించగలిగారు. ఆయన మూడేళ్ళ పదవీకాలంలో రెండేళ్ళు ప్రపంచాన్ని కుదిపేసిన 'కరోనా'తోనే గడిచిపోయాయి. ఆ కాలంలో కూడా విశ్వవిద్యాలయాభివృద్ధికి ఏ విధమైన అంతరాయమూ కలగకుండా ఆచార్య జగన్నాథరావు పలు చర్యలు చేపట్టారు. అత్యంత క్లిష్ట సమయంలో సమర్థవంతమైన నాయకత్వంతో ఆయన తీసుకున్న నిర్ణయాల ఫలితంగా అక్నూ ఎన్నో రికార్డులను సృష్టించింది.

## ఆచార్య మొక్కా జగన్నాథరావు సారథ్యంలో ...

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో భూగర్భ శాస్త్ర ఆచార్యునిగా సుమారు మూడు దశాబ్దాలు సేవలందించిన ఆచార్య మొక్కా జగన్నాథ రావు 2020 జనవరి 10న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా పాలనాపగ్గాలు చేపట్టారు. ఆయన బాధ్యతలు చేపట్టే నాటికి కరోనా సంక్షోభంతో విద్యారంగం కుదేలైపోయింది. విద్యార్థులు విద్యాలయాలకు దూరమయ్యారు. ప్రత్యక్ష తరగతుల నిర్వహణ నిలిచిపోయింది. దీనికి విరుగుడు ఏమిటా అని ఆచార్య జగన్నాథరావు ఆలోచించారు. **ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణ** చేపట్టారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఆన్‌లైన్ క్లాసుల నిర్వహణ ప్రారంభమైంది. విద్యార్థులకు క్లాసులు మిస్



అవుతున్నామనే భావన తప్పింది. ఆచార్యులు ఆన్‌లైన్‌లో క్లాసులను తీసుకుంటుండడంతో బోధనకు ఇబ్బంది లేకుండా పోయింది. సకాలంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాలను విడుదల చేసి ప్రతికూల పరిస్థితులను కూడా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సమర్థవంతంగా అధిగమించారు. కోవిడ్ మహమ్మారి విజృంభించిన తరుణంలో వర్సిటీ ప్రాంగణంలోని హాస్టల్‌ను 'క్వారంటైన్ సెంటర్లు'గా మార్చి ఆశ్రయం కల్పించారు. అందులోని కోవిడ్ బాధితులకు వర్సిటీతోపాటు వివిధ సంస్థల సహకారంతో భోజన ఏర్పాట్లు చేయించారు.

## 'వెబినార్స్'కు శ్రీకారం ...

సాధారణ రోజుల్లో వర్సిటీలోని వివిధ విభాగాలు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి సదస్సులను నిర్వహిస్తుంటాయి. కరోనా కారణంగా అలా వాటిని నిర్వహించేందుకు అవకాశం లేకుండా పోయింది. అప్పుడు వి.సి. ఆచార్య మొక్కా జగన్నాథరావు 'వెబినార్స్' ప్రారంభించారు. ఏ విశ్వవిద్యాలయమూ నిర్వహించని రీతిలో ఉపకులపతి జగన్నాథరావు మార్గనిర్దేశనంలో విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలు అతి తక్కువ కాలంలో 100కు పైగా వెబినార్స్ నిర్వహించి ఆసియా బుక్ ఆఫ్



వరల్డ్ రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డులను అక్కున్నా సాధించింది. దీనికి కారకులు వీసీ జగన్నాథ రావే!

## నాక్ 'బి'ప్లస్ సాధన ...

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చి మరిన్ని నిధులను సమకూర్చేందుకు నేషనల్ అసెస్‌మెంట్ అండ్ ఎక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) గుర్తింపును సాధించేందుకు ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు వర్సిటీలోని బోధన, బోధనేతర సిబ్బంది సహకారంతో విశేష కృషి చేసి ఫలితాన్ని సాధించారు. అక్కున్నాకు 22 నవంబర్ 2022న నాక్ 'బి' ప్లస్ గుర్తింపు లభించింది. నాక్ గుర్తింపు ద్వారా దూరవిద్యా కోర్సులు, సి.ఎస్.ఆర్. ఫండ్స్ తీసుకువచ్చి వర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు వీలైంది.

## ఐ.ఎస్.ఒ. గుర్తింపు ...

వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వచ్చేందుకు విశేషంగా కృషి చేశారు. ఆ కృషి ఫలితమే ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ (ఐ.ఎస్.ఒ.) సర్టిఫికెట్ లభించింది. దీనిద్వారా విశ్వ విద్యాలయం నాణ్యతా ప్రమాణాలకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు పొందేందుకు ఇది ఎంతగానో దోహదపడింది.

## ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపు ...

విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్, మేనేజ్‌మెంట్ కోర్సులకు ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఎ.ఐ.సి.టి.ఇ.) గుర్తింపు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు సాధించగలిగారు.


## ఇంక్యుబేషన్ సెంటర్ ...

విద్యార్థులకు చదువుకొనే సమయం లోనే వారి ఆలోచనలను గుర్తించి, సరైన ప్రోత్సాహాన్ని అందించి వారిని ఉత్తమ వ్యాపారవేత్తలుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఇంక్యుబేషన్ సెంటర్ దోహదపడుతుంది. ఇందులో మార్గదర్శనం పొందిన విద్యార్థులు తాము ఉపాధిని పొందడమే కాకుండా మరో పదిమందికి ఉపాధి కల్పించినవారవుతారు. ఈ ఇంక్యుబేషన్ సెంటర్ ప్రాధాన్యతను గుర్తించిన ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఇన్ఫోల్యాబ్ సొల్యూషన్స్ సహకారంతో ఇంక్యుబేషన్ సెంటర్ ఏర్పాటు చేయించారు.



## నన్నయ వాణి ...

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన ఆచార్య మొక్కా జగన్నాథరావు విశ్వవిద్యాలయ సమాచారాన్ని అందించేందుకు ఒక వారపత్రికను ప్రారంభిస్తే బాగుంటుందని సంకల్పించారు. ఆ సంకల్ప ఫలమే విశ్వవిద్యాలయాల చరిత్రలో విశ్వవిద్యాలయ స్థాయిలో తొలి తెలుగు వారపత్రిక 'నన్నయవాణి'ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు 2020 అక్టోబర్ 2వ తేదీన ప్రారంభించారు. ఇందులో విశ్వవిద్యాలయ సమాచారమే కాకుండా సంపాదకీయం, పుస్తక సమీక్ష, ప్రతిభావాణి, మంచిమాట, ఉపకులపతి ఉవాచ, విద్యార్థిలోకం, స్ఫూర్తి, ముఖాముఖి, మన కళాశాలలు ప్రత్యేక కథనాలతో ప్రతి సోమవారమూ 'నన్నయ వాణి' అన్ని వర్గాలవారినీ




అలరిస్తోంది. కొన్ని ప్రత్యేక సందర్భాలలో అదనపు పేజీలతో నన్నయవాణి ప్రత్యేక సంచికలను విడుదల చేస్తోంది. 'నన్నయవాణి' ఆన్‌లైన్‌లో కూడా విడుదలవుతోంది. ఈ పత్రికకు గౌరవ సంపాదకులుగా ఉపకులపతి (ఆచార్య మొక్కా జగన్నాథరావు), ప్రధాన సంపాదకులుగా కుల సచివులు (ఆచార్య టి. అశోక్), సంపాదకులుగా తెలుగు శాఖ సహాయ ఆచార్యులు (డాక్టర్ తలారి వాసు), పీఆర్వో (ఆనంద్) వ్యవహరిస్తున్నారు.

## క్రీడాభివృద్ధికి కేంద్రం నిధులు రూ.8.30 కోట్లు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి కేంద్రప్రభుత్వం నుంచి తొలిసారిగా నిధులను సాధించడంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు కృతకృత్యులయ్యారు. ఖేలో ఇండియా ప్రాజెక్టు నుంచి విశ్వవిద్యాలయంలో క్రీడాభివృద్ధికి రూ. 8.30 కోట్ల నిధులను ఆయన విడుదల చేయించగలిగారు. ఈ నిధులతో వర్సిటీలో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ వంటి క్రీడా సౌకర్యాలను కల్పించనున్నట్టు వీసీ జగన్నాథరావు ప్రకటించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ. 10కోట్ల పెండింగ్ నిధులను రాబట్టడంలో జగన్నాథరావు విజయం సాధించారు.

## ప్రకృతి నిలయం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని పచ్చని ప్రకృతి నిలయంగా తీర్చిదిద్దేందుకు ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు నడుం బిగించారు. విశ్వవిద్యాలయంలో 'గ్రీనరీ డెవలప్‌మెంట్ కమిటీ'ని ఏర్పాటు చేశారు. క్యాంపస్ ప్రధాన రహదారికి ఇరువైపులా అందమైన మొక్కలను నాటించారు. అటవీ అధికారులు, కడియం నర్సరీ యాజమాన్యాల భాగస్వామ్యంతో వర్సిటీలో మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టారు. అంతేకాకుండా భూగర్భ జలాల పెంపుదలకు అక్కడ ప్రాంగణంలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేయించారు.

## సమస్యారహితం

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని సమస్యా రహితంగా తీర్చిదిద్దేందుకు వీసీ మొక్కా జగన్నాథరావు పలు చర్యలు చేపట్టారు. విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఎవరైన ఏమైనా

సమస్యలను ఎదుర్కొంటుంటే వాటిని పరిష్కరించేందుకు **'కంప్లైంట్ మేనేజ్‌మెంట్ సిస్టం'** ఏర్పాటు చేశారు. అలాగే విద్యాపరమైన సందేహాలను నివృత్తి చేసేందుకు **'డయల్ అప్ నన్నయ 18008911801'** సేవలను ప్రారంభించారు. ప్రతి శనివారం, ప్రతి నెలా మూడో గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ విశ్వవిద్యాలయ విద్య, పరిశోధన, పరీక్షలు తదితర సమాచారాన్ని తెలుసుకోడానికి ఈ సేవలు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. ర్యాగింగ్ రహిత విద్యా కేంద్రంగా విశ్వవిద్యాలయ ప్రాంగణాన్ని వీసీ తీర్చిదిద్దారు. బోధన సిబ్బందిని, విద్యార్థులను ఈ యాంటీ ర్యాగింగ్ కమిటీలో భాగస్వాములను చేసి విజయం సాధించారు. విద్యార్థులకు వసతుల కల్పనలో వీసీ ముందున్నారు. స్టడీ రూములను ఏర్పాటు చేయించారు. హాస్టల్‌లో వసతులను మెరుగుపరచారు. స్టూడెంట్ క్లబ్‌ను ఏర్పాటు చేసి వారి సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించారు.

## దాతల సహకారం

విశ్వవిద్యాలయం అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం. దానిని గుర్తించిన ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు దాతలను వర్సిటీ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తున్నారు. రోటరీ క్లబ్ రాజమండ్రి రివర్ సిటీ వారి సహకారంతో వర్సిటీ క్యాంపస్‌లో సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయించారు. ఆదిత్య శేషారెడ్డి సహకారంతో



హాస్టల్‌లో ఆర్వో ప్లాంటును ఏర్పాటు చేయించారు. దాతల నుంచి 11వేలకు పైగా పుస్తకాలను సేకరించి 'నన్నయ భారతి' గ్రంథాలయాన్ని పరిపుష్టం చేశారు.

## విద్యార్థుల సేవలకు ప్రోత్సాహం

విద్యార్థుల్లో సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు వీసీ మొక్కా జగన్నాథరావు పలు చర్యలను చేపట్టారు. జాతీయ సేవాపథకం (ఎన్.ఎస్.ఎస్.)ను మరింత పటిష్టపరచి పలు సమాజహిత కార్యక్రమాలను చేపట్టారు. కోవిడ్ సమయంలో రక్తదాన శిబిరాలు, వస్తువుల పంపిణీ, కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు వంటి వాటిలో ఎస్.ఎస్.ఎస్. విద్యార్థులు చేసిన సేవలు అపురూపమైనవి. యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో 'బ్లడ్ డోనర్ హబ్' ఏర్పాటు చేశారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైనవారికి రక్తం అందించేందుకు ఈ 'బ్లడ్ డోనర్స్ హబ్' ఎంతగానో ఉపయోగ పడుతోంది. స్టూడెంట్ సపోర్ట్ సర్వీసెస్ కోసం 'ఇన్‌హౌస్ యాప్'ను అభివృద్ధి చేసి ప్రారంభించారు. విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు డిపార్ట్‌మెంటల్ వాల్ జర్నల్స్‌ను వీసీ ప్రారంభించారు.

## సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ

పెద్ద ఎత్తున పలు సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలను ఆదికవి నన్నయ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించి వర్సిటీ ఖ్యాతిని వీసీ మొక్కా జగన్నాథరావు ఇనుమడింపజేశారు. అంబేద్కర్ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే జాతీయ సంస్కృతీ మహోత్సవం, ఆదికవి నన్నయ సహస్రాబ్ది ఉత్సవం, జాతీయ జానపద నృత్యోత్సవం తదితర కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించి దేశం దృష్టి అక్నూపై పడే విధంగా వీసీ జగన్నాథరావు కృషి చేశారు. కులపతి, రాష్ట్రగవర్నర్



బిశ్వభూషణ్ హరిచందన్ ఆధ్వర్యంలో సమర్థవంతంగా అక్నూ స్నాతకోత్సవాన్ని నిర్వహించారు. దిశ యాప్ ప్రారంభ కార్యక్రమాన్ని వర్సిటీ ప్రాంగణంలో నిర్వహించారు.

ఇలా సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించి ఉపకులపతి




ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయాన్ని ప్రగతిపథంలో పురోగమింపజేశారు.

# ఐ.జి.సి.ఎ.ఆర్.లో పరిశోధన అవకాశాలపై సదస్సు




కరోనా సమయంలోనే సాంకేతికతను అందిపుచ్చుకుని వెబ్ నార్లు, వర్చువల్ సెమినార్లు నిర్వహించి రికార్డు సాధించిన నన్నయ విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు కరోనా తర్వాత నేరుగా సమావేశాలు, సదస్సులు నిర్వహిస్తూ మరింత ఉత్సాహం నింపుతున్నారు. ఇందులో భాగంగా ఇందిరా గాంధీ సెంటర్ ఫర్ అటామిక్ రీసెర్చ్ (ఐజిసిఎఆర్) లోని సైన్స్ అండ్ టెక్నాలజీకి సంబంధించిన పరిశోధన అంశాలపై శాస్త్రవేత్తలతో అక్టోబర్ 15 శనివారం నన్నయ విశ్వవిద్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. రసాయన శాస్త్రంలో మొదటి భారతీయ పరిశోధన పాఠశాలను స్థాపించి, భారతదేశంలో రసాయన శాస్త్ర పితామహుడిగా పేరొందిన ఆచార్య సర్ ప్రఫుల్ల చంద్ర రే స్మారక కార్యక్రమాలలో భాగంగా "అధ్యాపకుల పరిశోధన అవకాశాలు" అనే అంశంపై ఇంటరాక్టివ్ సెషన్‌ను యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్టమెంట్ ఆఫ్ కిమిస్ట్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ , ఐజిసిఎఆర్ సైంటిఫిక్ ఆఫీసర్స్ డా.సి.ఎ.ఎస్. బ్రహ్మానందరావు, డా.ఎ.శ్రీరామమూర్తి అతిధులుగా పాల్గొన్నారు. బోర్డ్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ న్యూక్లియర్






సైన్సెస్ అనేది డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీకి సలహా సంస్థ. విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు, జాతీయ ప్రయోగశాలలకు ఆర్థిక సహాయాన్ని సిఫార్సు చేస్తుంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ ఆదేశానికి సంబంధించిన రంగాలలో శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తుంది. రిసెర్చ్ డెవలప్మెంట్ ప్రాజెక్టులను గుర్తించి నిధులు సమకూర్చడం, సింపొజియా కాన్ఫరెన్స్‌లను నిర్వహించడానికి ఆర్థిక మద్దతు, కృష్ణన్ రీసెర్చ్ అసోసియేట్‌షిప్ పథకం కింద రిక్రూట్‌మెంట్, కౌన్సిల్ ద్వారా పరిశోధన ప్రాజెక్ట్‌లను అవార్డ్ చేయండం, ఎంటెక్ ఫెలోషిప్ అవార్డులు, పిహెచ్.డి ప్రోగ్రామ్ లు, రిటైర్డ్ సెంటిస్టుల అవార్డులు వంటి పరిశోధన, ప్రాజెక్టుల కార్యక్రమాలను చేస్తుంది' అని శాస్త్రవేత్తలు వివరించారు.



# ఇంజనీరింగ్ విద్యార్థుల ఇండస్ట్రీయల్ విజిట్






















విద్యార్థులకు చదువుతో పాటు ఇండస్ట్రియల్ టూర్, విజిట్స్ అవసరమని భావించిన విసి ఆచార్య మొక్కా జగన్నాధరావు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టారు. ఆయా విభాగాల విద్యార్థులను టూర్స్ కి , విజిట్ కి పంపిస్తున్నారు. ఇందులో భాగంగా నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్టమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో బెంగుళూర్ లోని పలు ప్రాంతాలకు ఇండస్ట్రీయల్ విజిట్ కు అక్టోబర్ 19 బుధవారం పంపించారు. యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ ఇండస్ట్రీయల్ విజిట్ ను జెండాఊపి ప్రారంభించారు. ఎ.ఐ.సి.టి.ఇ. గుర్తింపుతో కూడిన నాణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నారు. పాఠ్య ప్రణాళికలలో భాగంగా 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు డిపార్టమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విద్యార్థులను బెంగళూర్ ఇండస్ట్రీయల్ విజిట్ కు పంపారు. బెంగుళూర్ లోని సి.ఎస్.ఐ.ఆర్. నేషనల్ ఎరోస్పేస్ లెబోరేటరీ, ఐ.ఎస్.ఆర్.ఓ. యు.ఆర్.రావు శాటిలైట్ సెంటర్, శ్రీ మోక్షగుండెం విశ్వేశ్వరయ్యా మ్యూజియం వంటి ప్రాంతాలను సందర్శించి వచ్చారు. ఇంజనీరింగ్ లోని అద్భుతాలను ఆవిష్కరించిన ఇటువంటి ప్రాంతాలలో పర్యటించడం ద్వారా విద్యార్థులకు క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ విధానాలు అలవాటు అవుతాయన్నది విసి ఆచార్య మొక్కా జగన్నాధ రావు యోచన. అందుకు అనుగుణంగానే అధ్యాపకుల మార్గదర్శకంలో విద్యార్థులు క్రమశిక్షణతో ఇండస్ట్రీయల్ విజిట్ ను పూర్తి చేసుకొని వచ్చారు.

* * *

# నన్నయలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ బలోపేతం



చదువుతో పాటు ఉపాధి కూడా కల్పించే చర్యలు చేపట్టాలన్న ఉద్దేశ్యంతో విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాంగణాలకు డైరెక్టర్ ప్లెస్మెంట్ డివిజన్‌గా కంప్యూటర్ సైన్స్ ప్రొఫెసర్ పి.సురేష్ వర్మను అక్టోబర్ 20న నియమించారు. ఆచార్య సురేష్ వర్మకు సహకారంగా  మరికొందరు టీచింగ్ స్టాఫ్ ను అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ అండ్  ట్రైనింగ్ ఆఫీసర్‌లుగా నియమించారు. వారిలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ ఇంజనీరింగ్ అధ్యాపకులు కె.వి.వి.రమణ, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ అధ్యాపకులు డా.జె. బాలాజీ చంద్రమౌళి, ఆర్ట్స్ అండ్ కామర్స్ అధ్యాపకులు జె.రవిశంకర్, ఎడ్యుకేషన్ కాలేజ్ ఆర్.ఎస్. వరహాల దొర, కాకినాడ ఎం.ఎస్.ఎన్ క్యాంపస్ డా. ఎం. శ్రీరామరాజు, తాడేపల్లిగూడెం క్యాంపస్ అధ్యాపకులు డా.జె.మధనమోహన్‌లకు అసిస్టెంట్ ప్లేస్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఆఫీసర్‌లుగా నియమించారు. కాకినాడ, తాడేపల్లిగూడెం నుండి క్యాంపస్ కళాశాలలు, క్యాంపస్ల ప్లేస్‌మెంట్ అధికారులు తీసుకున్న అన్ని ప్లేస్‌మెంట్ సంబంధిత కార్యకలాపాలను పర్యవేక్షిస్తారు. వివిధ కళాశాలల్లో ప్లేస్‌మెంట్ అధికారులను సమన్వయం చేయడం ద్వారా వివిధ కళాశాలల్లో ప్లేస్‌మెంట్ డ్రైవ్ల ప్రణాళికలను అమలు చేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహనరెడ్డి సూచనల మేరకు ప్రతీ విశ్వవిద్యాలయంలో ప్లెస్మెంట్, స్కిల్ డెవలప్మెంట్, ఇంటర్న్ షిప్ లను బలోపేతం చేసి విద్యార్థులకు చక్కని ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నారని, ఇందులో భాగంగా ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అన్ని అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులకు చక్కని ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించామని చెప్పారు. డిగ్రీ విద్యార్థులకు రెండు నెలల ఇంటర్న్ షిప్, ఆరు నెలల ఇంటర్న్ షిప్ అవకాశాలను ఆయా సంస్థల సహకారంతో అందించామన్నారు. అలాగే విశ్వవిద్యాలయం స్థాయిలో ట్రైనింగ్ అండ్ ప్లెస్మెంట్ లను బలోపేతం చేయడానికి అనేక కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రైవేటు కంపెనీల సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా ఇచ్చే బజాజ్ వాల్ చంద్ వంటి సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని ట్రైనింగ్ అండ్ ప్లెస్మెంట్ అవకాశాలను ఉపయోగించుకుంటున్నారు. విద్యార్థులకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం విద్యార్థులను ఉపాధి పొందేలా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం వంటివి చేయాలని విసి సూచించారు.

# నన్నయలో అభిలేఖా కార్యాలయాన్ని ప్రారంభించిన వీసీ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అభిలేఖా రిజినల్ కార్యాలయాన్ని విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం ప్రాగణంలోని ఇంటర్నెషన్ గెస్ట్ హౌస్ లో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథ రావు అక్టోబర్ 21 శుక్రవారం ప్రారంభించారు. అపురూప గ్రంధాలను పరిశీలించారు. రాష్ట్రంలోని ప్రధాన విశ్వవిద్యాలయాల్లో ఇప్పటికే ప్రభుత్వ అభిలేఖా కేంద్రాలు ఉన్నాయని, ఇందులో భాగంగా నన్నయ విశ్వ విద్యాలయంలో అభిలేఖా కేంద్రాన్ని ఏర్పాటు చేసామని విసి జగన్నాధరావు చెప్పారు. ఈ కేంద్రంలో 1832 నుండి 1940 వరకూ గల ఫోర్ట్ జార్జి గెజిట్ లు, 1866 నుండి 1930 వరకూ గల జిల్లా గెజిట్‌లు, 1905 నుండి 1932 వరకు రెవిన్యూ ఫైల్స్, 1905 నుండి 1934 వరకు మద్రాసు జిల్లా గెజిట్ లు, 1879 నుండి 1939 వరకు మేన్యువల్స్, అరుదైన తాళపత్ర గ్రంథాలు ఉన్నాయన్నారు. ఈ అభిలేఖా కేంద్రంలో ముఖ్యంగా తెలుగు, చరిత్ర, సంస్కృతి, పొలిటికల్ శాస్త్రాలకు సంబంధించిన అరుదైన గ్రంధాలు, విస్తృతమైన సమాచారం లభిస్తుంది. అందుకే విశ్వవిద్యాలయంలోని పరిశోధన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అభిలేఖా కేంద్రాన్ని తీర్చి దిద్దాలని నిర్వహకులకు వీసీ సూచించారు. అలాగే నన్నయ విశ్వ విద్యాలయంతో కలిసి పరిశోధనపరమైన కార్యక్రమాలు నిర్వహించేం దుకు పయత్నించాలన్నారు. అరుదైన గ్రంధాలను డిజిటల్ ఫార్మెట్ లోనికి తీసుకువచ్చి వెబ్ సైట్ లో పొందుపరచాలన్నారు. విశ్వవిద్యాలయ పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు అభిలేఖా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకుంటూ మెరుగైన పరిశోధన పత్రాలు, ప్రచురణలు, పరిశోధన పత్రాలు వ్రాయాలని, అలాగే డా.బి.ఆర్. అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన నన్నయ భారతి పుస్తక భాఢాగారాన్ని ఉపయోగించు కోవాలని విసి సూచించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభిలేఖా డైరెక్టర్ వి.రంగరాజ్ మాట్లాడుతూ ప్రాచిన గ్రంధాలను భద్రపరచి, భవి పరిశోధకులకు అందించేందుకు ప్రభుత్వ సూచనతో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయంలో చక్కని కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు సహకరించిన వీసీ ఆచార్య జగన్నాథరావుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీసీ, రిజిస్ట్రార్, డైరెక్టర్‌లను అభిలేఖా కేంద్ర నిర్వాహకులు సన్మానించి అభినందించారు.

# అన్ని కాలేజీలు నాక్ గుర్తింపును సాధించాలి

## యాప్షీ వైస్ చైర్మన్ & డైరెక్టర్ క్యూ.ఎ.సి ఆచార్య రామమోహనరావు





విశ్వ విద్యాలయాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తూ, మరోపక్క కీలకమైన నాక్ గుర్తింపు తీసుకురావడానికి విసి ఆచార్య మొక్కా జగన్నాధరరావు చేస్తున్న కృషి అనన్యమైంది. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్ సెట్ట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ అండ్ డైరెక్టర్ క్యూ.ఎ.సి. ఆచార్య కె.రామమోహనరావు అక్టోబర్ 27న విచ్చేసారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలతో యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో "ఇంటర్న్ షిప్, ఎసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ బై నాక్" అనే అంశంపై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంచేందుకు కృషి చేస్తోందని, దానికి తగిన సహకారాన్ని కళాశాలలు అందించాలని సూచించారు. 2021 జీవో ప్రకారం రాష్ట్రంలోని అన్ని కాలేజీలు అక్రిడిటేషన్ సాధించాలి. నాక్ గుర్తింపు ద్వారా కళాశాలల నాణ్యత ప్రమాణాలు తెలుస్తాయి. చక్కని అవకాశాలు లభిస్తాయి అని రామమోహనరావు చెబుతూ, కళాశాలలు నాక్ గుర్తింపు సాధించేందుకు అవసరమైన మార్గదర్శకాలను వివరించారు. నాక్ గుర్తింపు ఉంటేనే త్వరలో కళాశాలలకు అనుబంధ గుర్తింపు ఉంటుందన్నారు. నాక్ గుర్తింపు దిశగా అన్ని కళాశాలలు అడుగులు వేయాలని, కళాశాలల నాణ్యతను పెంపొందించుకోవాలని సూచించారు.

ఈసందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తున్నందున అందుకు తగ్గట్టు కళాశాలలు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. నాణ్యమైన విద్యను అందించే గురువులు, వసతులు జాతికి అవసరమన్నారు. కళాశాలలు నాణ్యత ప్రమాణాలను పెంచుకోవాలి. నాక్ సాధనకు అవసరమైన వనరులు, వసతులు సమకూర్చుకోవాలి. విశ్వవిద్యాలయం పరిధిలో నాక్ గుర్తింపు సాధించిన కొన్ని కళాశాలలు మెంటర్ కళాశాలలుగా వ్యవహరించి మిగిలిన కళాశాలలకు సహకరించాలి' అని విసి సూచించారు. విశ్వ విద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలలకు నాక్ సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఇంటర్న్ షిప్ లను విజయవంతం చేసిన అందరిని అభినందించారు.

# నేషనల్ జిమ్నాస్టిక్స్‌లో నన్నయ విద్యార్థి ప్రతిభ

## క్రీడాకారిణిని అభినందించిన వీసీ జగన్నాథరావు




36వ నేషనల్ గేమ్స్ 2022లో ట్రామ్పోలిన్ జిమ్నాస్టిక్స్ రిథమిక్ ఉమెన్ కెటగిరిలో ప్రతిభ కనపరిచి సిల్వర్ మెడల్ సాధించిన విశ్వ విద్యాలయ విద్యార్థిని షేక్ యాసిన్ ను అక్టోబర్ 28న వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అభినందించారు. అంతేకాదు, ఆమెను సన్మానించి రూ. 20 వేలు నగదు బహుమతి, సర్టిఫికెట్టును అందించి మెడల్ తో సత్కరించారు. షేక్ యాసిన్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల ఐడియల్ కాలేజ్ లో డిగ్రీ ఫైనల్ విద్యార్థిగా ఉంటూ జాతీయ స్థాయి క్రీడా పోటీలలో ప్రతిభ కనపరచిందన్నారు. గుజరాత్ లో 36వ నేషనల్ గేమ్స్ 2022లో ట్రామ్పోలిన్ జిమ్నాస్టిక్స్ రిథమిక్ ఉమెన్ కెటగిరిలో సిల్వర్ మెడల్ సాధించిన ఈమె ఇదే స్ఫూర్తితో అంతర్జాతీయ క్రీడల్లోను రాణించాలని, ఇందుకు విశ్వవిద్యాలయం తరుపున తమ వంతు సహకారాన్ని అందిస్తామని విసి ప్రకటించారు. షేక్ యాసిన్ వంటి ఎందరో ప్రతిభవంతులైన క్రీడాకారులను విశ్వ విద్యాలయం ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు చక్కని అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

# సువాసనభరిత శానిటైజర్ తయారు చేసిన నన్నయ ఫార్మసి విద్యార్థులను అభినందించిన వీసీ



నన్నయ యూనివర్సిటీ తాడేపల్లిగూడెం ఫార్మస్యూటికల్ సైన్సెస్, స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ కె.కులదీపక్ వినయ్, కో.చైర్మన్ కె.రాజు , క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో సువాసన భరతమైన శానిటైజర్ రూపొందించారు. ఈసందర్భంగా నవంబర్ 5న యూనివర్సిటీ ప్రాగణంలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఫార్మసి విద్యార్థులు చేసిన శానిటైజర్ ను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. వరల్డ్ హెల్త్ ఆర్గనేజేషన్ ఫార్మల మూల ఆధారంతో పాటు మరికొన్ని ఫార్ములాలను ఉపయోగించి సువాసన భరితంగా శానిటేజర్‌లను తయారు చేసారని, దీనివలన చర్మంపై ఎటువంటి హానికరమైన ప్రభావం లేదని ధృవికరిస్తూ పిహెచ్ వంటి వివిధ రకాల టెస్ట్ ను నిర్వహించారని విసి చెప్పారు. శీతాకాలంలో ఉపయోగించే క్రీములు, లిప్ బామ్‌లను తయారు చేసారని చెప్పారు. ఫైటో ఫార్మసుటికల్ టెక్నాలజీతో నూతన ఔషదాలను తయారు చేయడంలో విభాగ అధ్యాపకులు, విద్యార్థులు, క్లబ్ సభ్యులు కృషి చేయాలన్నారు. నూతన ఆవిష్కరణలకు ప్రయత్నిస్తున్న విద్యార్థులకు సహకరిస్తున్న ప్రాంగణ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీరమేష్ ను వీసీ అభినందించారు.

# నన్నయకు ఐఎస్ఓ సర్టిఫికేషన్స్




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి ఐఎస్ఓ 50001: 2018 ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఎనర్జీ సేవింగ్ ప్రాక్టీసెస్, ఐఎస్ఓ 14001 : 2015 ఇంప్లిమెంటేషన్ ఆఫ్ గ్రీనరీ అండ్ ఎన్విరాన్మెంటల్ ప్రమోషన్ ఆక్టివిటీస్, జండర్ సెన్సిటైజేషన్ ఆడిట్ సర్టిఫికెట్స్ కూడా సాధించినట్లు వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలియజేశారు. హిమ్ ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ లీడ్ ఆడిటర్ ఆలపాటి శివయ్య విశ్వ విద్యాలయం ప్రాంగణంలో వీసీ జగన్నాథరావుకు నవంబర్ 7వ తేదీన సర్టిఫికేషన్‌ను అందజేశారు. యూనివర్సిటీ గ్రీన్, ఎన్విరాన్మెంట్, ఎనర్జీ, జెండర్ సెన్సిటైజేషన్ లో భాగంగా ఎంతో ఉన్నతంగా ఉందని, లింగ వివక్షత లేకుండా సమాన హక్కులను పద్ధతులను అనుసరిస్తున్న విధానాన్ని గుర్తించి జండర్ సెన్సిటైజేషన్ సర్టిఫికెట్ అందించారు. విశ్వ విద్యాలయంలో ఉన్న చెరువులతో పాటు ఇంకుడు గుంటలు, చెక్ డ్యామ్స్ పత్యేకతలుగా నిలిచాయన్నారు. అటవీశాఖ వారి సహకారంతో విస్తారంగా మొక్కలను పెంచుతూ విశ్వవిద్యాలయాన్ని ప్రకృతి ఒడిగా తీర్చిదిద్దు తున్నారు. ఎనర్జీ కి సంబంధించి సోలార్ పవర్, ఎల్.ఈ.డీ లైట్స్‌ను ఉపయోగిస్తున్నారు. అన్నిరకాలుగా విశ్వ విద్యాలయ అభివృద్ధికి కృషి చేస్తున్న వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు నాయకత్వాన్ని లీడ్ ఆడిటర్ శివయ్య ప్రశంసించారు. వీసీ జగన్నాథరావు స్పందిస్తూ, విశ్వ విద్యాలయ అభివృద్ధికి చిహ్నాలుగా సర్టిఫికేషన్లు నిలుస్తాయ న్నారు. సమర్థవంతంగా ఆడిట్ ప్రక్రియలు నిర్వహించి సర్టిఫికేషన్స్ అందజేసిన హిమ్ ఇంటర్నైషనల్ [illegible]న్ లీడ్ ఆడిటర్ శివయ్యను అ[illegible]రు.

# సోల్ సాఫ్ట్‌వేర్ ను ఆవిష్కరించిన వీసీ




ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం డా.బి.ఆర్.అంబేడ్కర్ కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాల సమాచారాన్ని ఆన్లైన్ ద్వారా తెలుసుకోడానికి సోల్ సాఫ్ట్వేర్ ఫర్ యూనివర్సిటీ లైబ్రరీస్ అనే గ్రంధాలయ సాఫ్ట్వేర్ ను ఉపకులపతి ఆచార్య మొక్క జగన్నాథరావు నవంబర్ 12న ఆవిష్కరించారు. ఈ సాఫ్ట్వేర్ ద్వారా గ్రంథాలయంలో గల పుస్తకాల వివరాలు, విద్యార్థులకు తీసుకోవడానికి వీలుగా గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాల వివరాలు తెలుసు కోవడానికి ఈ సాఫ్ట్వేర్ ఉపయోగకరంగా ఉంటుందని విసి చెప్పారు. విద్యార్థులు అధ్యాపకులు తమకు కావలసిన పుస్తకాలను ఆన్లైన్ ద్వారా రిజర్వు చేసుకొనే సౌలభ్యం కుడా ఈ సాఫ్ట్వేర్ లో ఉందని తెలియజేసారు. ఆన్లైన్ ద్వారా సలహాలు సూచనలు ఇచ్చె అవకాసం కుడా ఈ సాఫ్ట్వేర్ లో ఉందని తెలియజేశారు.

# ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్‌కు ఎంపికైన నన్నయ విద్యార్థులు



విద్యార్థులు  చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని  ముఖ్యంగా క్రీడలు, కళలు, సేవా రంగాల్లో కూడా తమదైన ముద్ర వేయాలని విసి ఆచార్య మొక్కా జగన్నాథరావు చెబుతూ ఉంటారు. అందుకే అన్ని కళాశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించాలని సూచిస్తుంటారు. ఇందులో భాగంగా ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. లను ప్రోత్సహిస్తున్నారు. దీంతో  వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్ ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ 2022కు నన్నయ విశ్వవిద్యాలయం నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. యూనివర్సిటీలో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు విద్యార్థులను నవంబర్ 20న అభినందించారు. నన్నయ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన  ఎన్.ఎస్.ఎస్ సెలక్షన్స్ కు రెండు వందల మంది విద్యార్థులు హాజరవ్వగా, ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసి వెస్ట్ జోన్ ఎన్.ఎస్.ఎస్. ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ 2022 సర్దార్ పటేల్ యూనివర్సిటీ గుజరాత్ పంపిస్తున్నారు. ఇందులో  యు. చంద్రమౌళి (ఆదిత్య కాలేజ్, రాజమండ్రి), ఎం.రమేష్ (వై.ఎన్.కాలేజ్), కె.బాబి (ఆదిత్య, కాకినాడ), బి.లతామల్లేశ్వరి (ఎస్.కె.ఎస్.డి., తణుకు), కె.అనిత (ఆదిత్య, తుని), వై.భూవనేశ్వరి(ఎస్.కె.ఆర్.ఉమెన్స్, రాజమండ్రి) ఎంపికయ్యారు. ప్రి రిపబ్లిక్ డే పరేడ్ క్యాంప్ 2022కు ఎంపికైన విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరచి విశ్వవిద్యాలయ ఔనత్యాన్ని మరింత పెంచాలని విసి జగన్నాథరావు ఆకాంక్షిస్తూ, శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో రిపబ్లిక్ డే 2023 కార్యక్రమంలో నన్నయ విద్యార్థులు ఎంపిక కావాలని సూచించారు.

# ఆదివాసీ సమరయోధుల స్మరణ



వివిధ రకాల సెమినార్లలో భాగంగా నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ , ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం సంయుక్త ఆధ్వర్యాన విద్యాకళాశాల ఆధ్వర్యంలో "భారత స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన వీరులు" అనే అంశంపై నేషనల్ సెమినార్ నవంబర్ 22 మంగళవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు, విశిష్ట అతిథిగా మెంబర్ ఆఫ్ ఎన్.సి.ఎస్.టి న్యూఢిల్లీ డా.రూప్ నారాయణ్ జి.మంద్వే హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్వాతంత్రోద్యమంలో ఆదివాసి సమర యోధుల పాత్రలను ప్రతిబింబిస్తూ రూపొందించిన చిత్ర ప్రదర్శన అందరిని ఆకర్షించింది. ఈ సందర్భంగా ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన ఆదివాసీ సమరయోధులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన అనేక నిరసనలకు ఆదివాసీ వీరులు నాయకత్వం వహించారని అన్నారు. గిరిజనుల హక్కుల కోసం వారు చేసిన పోరాటం విప్లవంగా మారడాన్ని భారతదేశం చూసిందన్నారు. గిరిజన ప్రతిఘటన ఉద్యమం భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అంతర్భాగమన్నారు. ఈ చారిత్రాత్మక పోరాటంలో కొమరంభీమ్, రామ్ జీ గోండు, బిర్సాముండా, రాణి గైడిన్లియు, లక్ష్మణ్ నాయక్, వీర్ సురేంద్రసాయి, వంటి వారు ఎంతో వీరోచితంగా పోరాటం చేసారన్నారు. నన్నయ విశ్వవిద్యాలయంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు. డా.రూప్ నారాయణ్ జి.మంద్వే మాట్లాడుతూ ఎన్.సి.ఎస్.టి న్యూఢిల్లీ ప్రతిపాదన చేసి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మ్యూజియం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.

# ‘మొక్క’వోని దీక్షతో నాక్ గుర్తింపు




ఏదైనా ఒక కార్యం తలపెడితే అది అంత సులభంగా అవ్వదు... అందుకోసం ఎంతో సాధన చేయాలి .. వెంటబడి తిరగాలి .. కొర్రీలు రాకుండా చూసుకోవాలి .. అందరినీ సమన్వయం చేసుకోవాలి .. అవరోధాలను అధిగమించాలి .. విమర్శలను భరించాలి .. దీనికి మొక్కవోని దీక్ష అవసరం ... అలాంటి దీక్షా పట్టుదలతో ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య మొక్క జగన్నాథరావు ‘నాక్’ చేసిన కృషి ఫలించింది. నన్నయ యూనివర్సిటీకి ‘నాక్’ గుర్తింపు వచ్చింది. నాక్ బి ప్లస్ గ్రేడ్ వచ్చింది. అసలంటూ పునాది వేస్తె తర్వాత గ్రేడ్ పెరుగుతుంది. కోవిడ్ సమయంలో కూడా యూనివర్సిటీ కార్యకలాపాల వేగం పెంచిన ఆచార్య మొక్క జగన్నాథరావు ‘నాక్’ గుర్తింపు విషయంలోనూ అదే చేశారు.. వస్తుందా రాదా అనే మీమాంస సహజమగానే కొందరిలో వెంటాడినా .. చివరకు ఆయన కల సాకారమైంది. యూనివర్సిటీ ఓ గుర్తింపు వచ్చింది .. దీంతో భవిష్యత్తులో ఇంకా గ్రేడ్ పెరిగే ఛాన్స్ ఉంటుందని చెప్పకతప్పదు.

# నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ బి ప్లస్ గ్రేడ్

ఎన్నాళ్ళో వేచిన ఉదయం .. అని ఓ సినీ కవి రాసినట్లు, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఏర్పడ్డాక తొలిసారిగా నేషనల్ ఎసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (నాక్) గుర్తింపు లభించింది. నాక్ గుర్తింపు కోసం విసి మొక్కా జగన్నాథరావు చేస్తున్న ప్రయత్నం ఫలించింది. ఈ సందర్భంగా నవంబర్ 23బుధవారం యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వీసీ జగన్నాథరావు నాక్ గ్రేడ్ విషయాన్ని ప్రకటించి తన ఆనందాన్ని పంచుకున్నారు. నన్నయ విశ్వవిద్యాలయ చరిత్రలోనే తొలిసారిగా నాక్ గుర్తింపును సాధించామని, విశ్వవిద్యా లయ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లికించదగిన రోజని అయన ఆనందం వ్యక్తంచేశారు. విశ్వవిద్యాలయానికి నూతన శకం ప్రారంభమైందన్నారు. విశ్వవిద్యాలయం మరింత అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. తాను వీసీగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి నాక్ గుర్తింపును సాధించాలనే ధృఢ సంకల్పంతో పని చేసానని గుర్తుచేశారు. ముఖ్యంగా కోవిడ్ సమయాన్ని కూడా సద్వినియోగం చేసుకుంటూ నాక్ సాధనకు అవసరమైన డాక్యుమెంటేషన్ సిద్ధం చేసామని చెప్పారు. నన్నయ విశ్వవిద్యాలయానికి వరుసగా ఐ.ఎస్.ఓ., ఎ.ఐ.సి.టి.ఇ., గ్రీన్ ఆడిట్, ఎనర్జీ అడిట్, జెండర్ సెన్సిటిజేషన్ వంటి గుర్తింపులతో పాటు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ వంటి అరుదైన రికార్డులను సాధించామని వివరించారు. ఈ నెల 15,16,17 తేదీలలో నాక్ పీర్ టీమ్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాగణాలను విజిట్ చేసారని, విశ్వవిద్యాలయంలోని వనరులు, వసతులు, విద్య, పరిశోధన, ప్రయోగశాలలు, ప్రయోగాత్మక కార్యక్రమాలు, నాణ్యత ప్రమాణాలు వంటివి పరిశీలించారని, ఇటీవల కాలంలో చేపట్టిన బెస్ట్ ప్రాక్టీసెస్ పై నాక్ పీర్ టీమ్ సంతృప్తిని వ్యక్తం చేసారని విసి జగన్నాథరావు అన్నారు. నాక్ సాధనకు కృషి చేసిన ఎగ్జిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి, క్రైటీరియా హెడ్స్, సభ్యులకు అభినందనలు తెలియజేసారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం తొలిసారిగా సాధించిన నాక్ బి ప్లస్ గ్రేడ్ ఆధారం చేసుకొని భవిష్యత్ లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు.

రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి నాక్ 'బి ప్లస్' గుర్తింపు రావడం హర్షనీయమన్నారు. నాక్ గుర్తింపుకు సహకరించిన విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తరువాత నాక్ ఎగ్జిక్యూటీవ్ కోఆర్డినేటర్ డా.కె.వి.స్వామి, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.రమణేశ్వరి, డా.వి.పెర్సిస్, డా.ఎం.కమలకుమారి, ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, డీన్స్ డా.పి.వెంకటేశ్వరరావు, డా.డి.జ్యోతిర్మయి, యూనివర్సిటీ ఇంజనీర్ డా.కె.నూకరత్నం, ఎన్.లింగారెడ్డి లు నన్నయ విశ్వవిద్యాలయానికి నాక్ గుర్తింపు రావడంపై తమ అభిప్రాయాలను తెలియజేసారు. నన్నయకు నాక్ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో కృషి వీసీ జగన్నాథరావుని విశ్వవిద్యాలయ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది ప్రశంసించి అభినందించారు. విశ్వవిద్యాలయ రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం ప్రాగణాల సిబ్బంది పాల్గొన్నారు.

# అందరి సహకారంతో నాక్ గుర్తింపు సాధించాం : మొక్కా జగన్నాథ రావు






ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం లోని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అందరి సహకారంతో 2022 నవంబర్ 22వ తేదీన నాక్ బి ప్లస్ గ్రేడ్ వచ్చింది. నేను బాధ్యతలు చేపట్టిన తరువాత అన్ని సర్టిఫికెట్లు నాక్ సాధించాలనే లక్ష్యంతో పని చేసి ఐ.ఎస్.ఓ. ఎ.ఐ.సి.టి. ఇ. నేడు నాక్ గుర్తింపు వంటి విజయాలు సాధించాం' అని ఆచార్య మొక్కా జగన్నాధరావు వినమ్రంగా ప్రకటించారు. విశ్వవిద్యాలయానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలనే ప్రయత్నాలలో భాగంగా ఈ గుర్తింపు లభించిందన్నారు. 'ముఖ్యంగా కోవిడ్ కాలంలో కూడా వెబినార్స్ రూపంలో విద్య, విజ్ఞానాలను వ్యాప్తి చేసాం. తక్కువ కాలంలో ఎక్కువ వెబినార్స్ నిర్వహించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఆసియా బుక్ ఆఫ్ రికార్డులు సాధించాం. నాకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని నా కాంట్రిబ్యూషన్ గా విశ్వవిద్యాలయాన్ని అకడమిక్ గా అభివృద్ధి చేసి, విశ్వవిద్యాలయానికి అవసరమైన సర్టిఫికెట్టులను సాధించాం. నాక్ గుర్తింపు ద్వారా దూరవిద్యాకోర్సులు, సి.ఎస్.ఆర్. ఫండ్స్ తీసుకువచ్చి విశ్వవిద్యాలయాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు. సైన్స్ లో రిసెర్చ్ మరింత పెంపొందించు కోవాలి తద్వారా భవిష్యత్ లో మంచి గ్రేడ్ వచ్చేందుకు అవకాశం ఉంటుంది. నాక్ గుర్తింపు సాధించిన సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు' అని ఆచార్య మొక్కా జగన్నాధరావు చెప్పుకొచ్చారు.



CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN(A),ELURU
33rd GRADUATION DAY


CH.S.D.ST.THERESA'S COLLEGE FOR WOMEN(A),ELURU
Affiliated to Adikavi Nannaya University- Rajamahendravaram
INSIGNIA
Celebrating Nypunya Vikas
Chief Guest
HEMISTRY
HEARTY WELCOME
COMMERCIALISATION OF PYROLISED WASTE PLASTIC IN W.G.DISTRICT